THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 310 ** హైద్రాబాద్, శనివారం, 27-11-1965 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిశాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

విమానాల్లో తిరిగే మంత్రులు

జీతాలు తీసివేయించే ప్రతిపాదన లేదని శ్రీహాథీ

న్యూఢిల్లీ, నవం 26

అధికారబాధ్యతలపై విమానాల్లో ప్రయాణించే మంత్రులు ఉన్నతాధికారుల జీతాల్ని తీసివేయించే ప్రతిపాదన ఏమీ లేదు. దేశముందు లేదని నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయములో హోం వ్యవహారాల మంత్రి శ్రీ లైసుఖులాల్ హాథీ తెలిపారు.



హైదరాబాద్ స్టేట్ బ్యాంకు ఉద్యోగులు జాతీయ రక్షణ నిధికై 25 వేల రూపాయలను 23వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి అందజేశారు.

శాసనసభలో అనధికారతీర్మానాలు:

గ్రామ పంచాయత్ చట్టం సవరణకు నిరాకరణ

ఉద్యోగార్థులు. విద్యార్థుల సర్టిఫికెట్లకు గెజిటెడ్ ఆఫీసర్ల ధ్రువీకరణ నియమం తొలగింపునుగూర్చిన ప్రతిపాదన ఉపసంహరణ

హైద్రాబాదు, నవంబరు 26

గ్రామ పంచాయత్ చట్టాన్ని సవరించాలని కోరుతూ స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ రామచంద్రరావు దేశపాండే తెచ్చిన అనధికార తీర్మానాన్ని నేడు రాష్ట్రశాసనసభ తోసి పుచ్చింది.

గ్రామ పంచాయత్‌పైన, న్యాయ పంచాయత్‌పైన, కన్సిలియేషన్ బోర్డుపైన, గ్రామపంచాయత్ సర్పంచు, సభ్యుడు, అధికారులపైన ఎవరూ 2 నెలల నోటీసు లేకుండా ఫిర్యాదులు చేసి కేసుపెట్టే అవకాశ లేకుండా గ్రామ పంచాయత్ చట్టములో ఉన్ననిబంధన 144ను తొలగించాలని శ్రీరామచంద్రరావు తన తీర్మానముద్వారా కోరారు. ఈవిధమైన ఉండడమువల్ల ప్రజలకు జరుగ వలసిన సహాయము జరుగక పోవచ్చునని ఆయన వాదించారు.

పంచాయత్‌రాజ్ శాఖ మంత్రి బదులు సహకార శాఖామంత్రి శ్రీ తోటరామస్వామి శాసనసభలో నేడు ఈబిల్లును వ్యతిరేకించారు. ఓటింగ్‌కై కోరగా అనధికార బిల్లుకు వ్యతిరేకముగా 77, అనుకూలముగా 20 ఓట్లు వచ్చాయి.

కాలేజీల్లో సీట్లకై విద్యార్థులు, ఉద్యోగార్థులైన అభ్యర్థులు తమ దరఖాస్తులలోపాటు గెజిటెడ్ ఆఫీసర్ల ధ్రువీకరణగల సర్టిఫికెట్లు జతపరచాలన్న నియమము తొలగించాలని కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రతిపాదించిన మరో అనధికార తీర్మానము చివరకు ఉపసంహరించుకోబడింది. బిటిఎస్ సభ్యత్వానికి విద్యావిషయాలు కాని వారికి అవకాశాలు కల్పించకుండా ఉండేందుకు ఈ ధ్రువీకరణల పద్ధతిని బిటిఎస్ పాయములో ప్రవేశపెట్టేందుకు ఈవాడు అపద్ధతి అక్కరలేదనీ ఈపద్ధతి వల్ల గ్రామాలలోనివారు చాలా ఇబ్బంది పడాల్సి వస్తున్నదనీ శ్రీసర్వేశ్వరరావు అన్నారు.

రాజ్‌ఘాట్ శాంతివన్

నేపాల్ రాజదంపతుల సందర్శన

న్యూఢిల్లీ, నవంబరు 26

నేపాల్ రాజు మహేంద్ర రాణిరత్న నేడు రాజఘాట్‌కు శాంతి వనానికి వెళ్ళి మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూలకు శ్రద్ధాంజలి ఘటించారు. వారి సమాధులపై పుష్ప గుచ్ఛాలు ఉంచారు. శాంతి వనాన్ని సందర్శించి నేపాల్ రాజు ఎ. ఐ. ఆర్. న్యూస్ రీల్‌కు సందేశ మిచ్చారు. రాజఘాటులో వీరికి బదుపున్నతాలు సమర్పించబడినవి.

న్యాయమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ ఈ ఇబ్బంది తొలగించడానికి వేరే శాసనము చేయనక్కరలేదని తెలుపుతూ అనధికార తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందిగా కోరారు.

మరో రెండు అనధికార తీర్మానాలు కూడా నేడు పరిశీలనకు రావలసి ఉన్నవిగాని అవి పరిశీలనకు గైకొనబడలేదు. వాటిలో ఒకటి గోవధ నిషేధాన్ని గురించిన శ్రీ కెన్నెటివిళ్ళ సాధారణ బిల్లు, రెండోదివార్తాపత్రికలకు అసెంబ్లీ రిపోర్టింగ్ వ్యవహారాలలో రక్షణకు ఉద్దేశించిన శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య బిల్లు.

అన్ని ప్రయివేటు మెడ్యూలు బ్యాంకుల్ని జాతీయము చేయాలన్న మరో అనధికార తీర్మానాన్ని నేడు శాసనసభ అసంపూర్ణముగా చర్చించింది.

పాక్ అసెంబ్లీలో భుట్టో గంగవెర్రులు

ఆతని విదేశాంగవిధానంపై ప్రతిపక్షం తీవ్ర విమర్శ:గంద్రగోళంబైటికి రాకుండా పాక్ ప్రభుత్వం నిషేధాజ్ఞలు

న్యూఢిల్లీ, నవంబరు 26

రావల్పిండిలో జరుగుతున్న పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీసమావేశం లో గతవారం ప్రతిపక్షసభ్యులు పాక్ విదేశాంగ మంత్రి భుట్టో విదేశాంగ విధానం పూర్తిగా విఫలించినట్టు తీవ్ర విమర్శ చేశారు. కాని ఈ వార్త లేదీ పాక్ రేడియోలోను, పత్రికలలోనూ వెల్లడికాకుండా పాక్ ప్రభుత్వం కట్టడి చేసింది.

అందువల్ల ఆలస్యముగా ఇక్కడికి చేరిన వార్తల ప్రకారము తూర్పు పాకిస్తాన్ ప్రతిపక్ష సభ్యుడు అబ్దుల్ ఖాసిం అనువాదకుడు భుట్టో విదేశాంగ విధానంవల్ల భారతదేశానికే లాభము కలిగిందనీ పాకిస్తాన్ మిత్రరాజ్యాలు కూడా శత్రురాజ్యాలుగా మారాయనీ భుట్టోపద్ధతులు భారతదేశానికే ప్రయోజనకరమైనాయి కాబట్టి భుట్టో నిజమైన భారతీయుడుగా ప్రవర్తించినట్లేననీ దుయ్యబట్టాడు. ఈమధ్యవరకూ భుట్టో తాను భారతీయుడనేనని చెప్పుకొన్నట్లు భారత పత్రికలలో వెల్వడిన విశేషాలను మరో ప్రతిపక్ష సభ్యుడు ఈ సందర్భంగా ఎగతాళిగాగా పేర్కొన్నాడు.

దానితో భుట్టో ఉగ్రుడైపోయి తనను భారతీయుడుగా పేర్కొన్నందుకు ప్రతిపక్షసభ్యుల మీద విరుచుకుపడ్డాడు. ఇష్టము వచ్చినట్లు దూషణకూడా సాగించాడట. భుట్టో అధికార ముస్లింలీగ్ సభ్యులు ప్రతిపక్ష సభ్యుల్ని తమ రిమార్కులు ఉపసంహరించుకోవాలని కోరారు. కాని ప్రతిపక్షాలవారు నిరాకరించడమేగాక తమ విమర్శను పునరుద్ఘాటించడంతో జాతీయ అసెంబ్లీలో గందరగోళపరిస్థితి ఏర్పడింది. మైకులు, ఇతర వస్తువులు కూడా ఆగ్రహంతో సభ్యుల చేతులలో ఊగిపోయాయట. భుట్టో మర్యాద రహిత దూషణల్ని ఉపసంహరించుకోవాలని కూడా ప్రతిపక్షాలవారు డిమాండుచేశారు.

స్పీకర్ అబ్దార్‌ఖాన్ పరిస్థితిని అదుపులో పెట్టలేక పోయాడు. దూషణల్ని ఉపసంహరించుకోవడం వలనే దిగి భుట్టోను కోరలేకనూ పోయాడు. ఈ సంతన రిమార్కుల్ని పదేపదే పునరుద్ఘాటించాడట.

ఈ గందరగోళము నవంబరు 17న జరిగింది. బైటికిపొక్కి ప్రచారము కాకుండా పాకిస్తాన్ ప్రభుత్వము రేడియోను, పత్రికల్ని ఆదేశించడంవల్ల ఈ వార్త ఆలస్యంగా అందింది.

లక్షగ్రాముల బంగారం బాండ్లలో పెట్టుబడి

ప్రధాని అగమనంనాటికి చేయాలని సంకల్పం

విజయవాడ, నవంబరు 26

శ్రీరామకృష్ణదూత్ బంగారు బాండ్లలో విరివిగా పెట్టుబడి పెట్టుమని వర్తకవర్గము వారిని అభ్యర్థించారు.

డిసెంబరు 11వ తేదీన ప్రధాని శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి మన నగరాన్ని సందర్శించులోపుగా ఒక లక్ష గాముల బంగారము బాండ్లలో పెట్టుబడిని సంపాదించాలని ఇదివరకు అంచనా వేయబడిన సంగతి వారి జ్ఞప్తికి తెస్తూ దీనిలో ఎక్కువ భాగము వర్తకవర్గము వారే మోయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి తగు ప్రోత్సాహం కలిగించుటకు శ్రీ పన్నాలాల్ పిట్టి అధ్యక్షతన ఒక సమావేశము ఏర్పాటు చేయబడింది.

సమయం వచ్చినప్పుడు వర్తక సంఘంవారు వారిపాత్రను సక్రమంగా నిర్వహించగలరని తనకు నమ్మకమున్నదని ఆయన అన్నారు.

దేశంలోనే విడిపరికరాల ఉత్పత్తి

దిగుమతులు తగ్గించుకొనేందుకు కేంద్రం తీవ్ర పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 26

ప్రస్తుత విదేశ మారక ద్రవ్యము ఇబ్బందుల దృష్ట్యా దేశములో విడి పరికరాల ఉత్పత్తి కార్యక్రమాలను త్వరితంగా నిర్వహించేందుకు కేంద్ర పరిశ్రమల మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటోంది. స్వదేశీ సరుకుల వాడకం హెచ్చుగా వున్న సందర్భాలలోనే అంటే సాధారణంగా, అదిలోనే నూరింట 85వంతుల పరికరాలు దేశములోనే ఉత్పత్తి కాగల అవకాశంవున్న సందర్భాలలో మాత్రమే కొత్తగా పెన్సులు జారీ చేయవచ్చునని నిపాదు చేయడం జరుగుతోంది.

ఈవాళ లోకసభలో కేంద్రపరిశ్రమల శాఖామంత్రి శ్రీ కొత్తరఘురామయ్య ఈసమాచారం తెలియజేశారు.

ఇంతవరకూ విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసివస్తున్న విడి పరికరాలను దేశంలోనే ఉత్పత్తి చేసేందుకు గల అవకాశాలను గురించి కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖ డైరెక్టరు జనరల్ కార్యాలయం పరిశీలన జరుపుతూ, తగుచర్యలు తీసుకుంటుందనీ యీరంగంలో సాధించిన అభివృద్ధిని జాగ్రత్తగా గమనించడం జరుగుతోందనికూడా శ్రీ రఘురామయ్య తన సమాధానంలో వివరించారు.

ఉస్మానియా బి. ఎస్సీ. పార్టు 1,2 ఫలితాలు

హైదరాబాద్, నవంబరు 26

గత సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో జరిగిన బి. ఎస్సీ. పార్టు 1,2 పరీక్షలలో గెలుపొందినవారు:-

మొదటి తరగతి మెరిట్ ప్రకారం:-

5985 అహ్మద్ ఖుస్రూ 5011 మహ్మద్ ఇక్బాల్.

రెండవతరగతి:- 4456 5147 5415 5989 6118 6331 6360.

పాస్‌క్లాస్: 4457 59 64 4698 99 4702 3 4838 39 40 97 5003 5 8 9 12 15 27 5145 46 49 5257 91 5409 13 5649 51 52 54 61 5723 5837 39 43 5950 52 84 87 6119 20 21 22 23 25 26 29 30 31 33 36 37 38 6330 34 36 95 6403 6503 4.

బి. ఎస్సీ. పార్టు 2

మొదటి తరగతి మెరిట్ ప్రకారం: 5529 యల్. శ్యామ్ సుందర్ 5502 యం. శివరామ చంద్రరావు 5527 పి. రాజారామ్‌రెడ్డి, 5526 కె. జయప్రకాశ్ వాధ్.

రెండవతరగతి: 4512 26 59 67 70 85 4719 24 31 65 91 4800 2 4 72 4909 82 89 5077 82 83 5140 96 5207 15 16 20 5322 25 5501 5 33 58 60 5732 34 60 65 75 77 5911 74 6037 54 6237 57 61 82 6379 6444 45 46 49 54 68.

పాస్‌క్లాస్: 4515 21 25 27 33 72 76 84 4671 72 4720 22 28 33 35 38 43 63 90 93 94 95 96 4801 7 8 9 10 4914 79 81 86 5085 88 89 5102 6 10 5200 9 69 76 5324 26 5482 5507 9 25 28 51 57 5727 33 45 53 68 71 72 5878 81 84 85 92 5909 12 72 73 6021 35 38 39 53 55 62 6220 24 25 31 34 38 51 54 55 56 58 59 60 62 67 70 79 83 84 87 6377 84 6450 55 61 64 66 74.

(చివర పేజీ చూడుడు)

ఆంధ్రప్రదేశ్‌లో వడ్లు-బియ్యం ఉత్పత్తి

9 నెలల వివరాలు

హైదరాబాదు, నవం 26

1964-65 లో ఆంధ్ర ప్రదేశ్‌లో వడ్లఉత్పత్తి (శాస్త్రీయ అంచనా) 7176800 టన్నులు ఈలెక్కమబియ్యము లో కెప్పలం కే 4784200 టన్నులు.

వ్యవసాయ మంత్రి ఒక ప్రశ్నకు ప్రాత మూలకంగా సమాధానమిస్తూ నేడు శాసనసభలో ఈ సమాచారాన్ని తెలిపారు. ఇందులో ఖరీఫ్‌పంట వడ్లు 5868285టన్నులు;బియ్యం3912190 టన్నులు. రాబి పంట 1808015 టన్నులవడ్లు;బియ్యం872010టన్నులు పైశాలంలో ఈరాష్ట్రంనుండి బయటి రాష్ట్రాలకు రవాణా చేయడానికి సేకరించుటకు నిర్ణయించుకొన్న బియ్యపు లక్ష్యం 7 లక్షల టన్నులు. అవసర సమయంలో వాడకానికై నిల్వ ఉంచుటకు 1 30లక్షల టన్నులబియ్యం సేకరించబడింది. ఇకపోను మిగులుబియ్యం రాష్ట్రంలో వాడకానికై 3904200 టన్నులుంటవి.

ఎం.పి.లతో ప్రణాళికా వ్యవహారాల ఇష్టాగోష్ఠి సమితి ఏర్పాటు

న్యూఢిల్లీ నవంబరు 26

ప్లానింగ్ వ్యవహారాలను అప్పుడప్పుడు చర్చించడానికిగాను ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ఎం.పి లతో కూడిన ఇష్టాగోష్ఠిసమితిని ఏర్పాటుచేశారు. ఇందులో ప్రధానితో పాటు 18గురు సభ్యులుంటారు. హోంవ్యవహారాలు, ఆర్థిక, ఆహార, పారిశ్రామిక, ప్రణాళికా శాఖల మంత్రులుగాక ఇందులో సభ్యులుగా ఉండే 8మంది ఎం.పిలు వీరు:

భూపేశ్‌గుప్త (కమ్యూ), డా॥ జి.ఎస్. మేల్కోటే, ఎస్.ఎస్. మిశ్రా (కాం), కె. మనోసారన్ (కజగం), కర్నీసింగ్, ఇందూలాల్ యాజ్ఞిక్ (స్వ), ఎ.బి. వాజపేయీ (జన్), ఎస్ ఎస్. ద్వివేది (పి.ఎస్.పి.).

పరిషత్తులు, సమితుల ఆధీనం నుండి పాఠశాలల స్వాధీనం

మండలిలో అనధికార తీర్మానంపై చర్చ సందర్భంగా డిమాండు

హైదరాబాద్, నవం 26

జిల్లాపరిషత్తులు, పంచాయత్ సమితుల ఆధీనంనుండి పాఠశాలలను తొలగించి ఉపాధ్యాయులు, విద్యాధికారులు, ప్రజాప్రతినిధులతోకూడిన విద్యాసంఘాల ఆధీనత్వాన వాటిని నిర్వహించాలని సూచనచేస్తూ శ్రీ పి. శ్రీరామ్మూర్తి (స్వ-టీచర్) ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై నేడు శాసనమండలిలో చర్చ జరిగింది. తన తీర్మానంపై ఓటు గైకొనాలని శ్రీ రామ్మూర్తి ఒత్తిడి చేయలేదు.

టీచర్ల నియోజకవర్గం నుండి ఎన్నికైన సభ్యులు ప్రతిపక్షసభ్యులు ఈఅనధికారబిల్లును బలపరచగా, విద్యామంత్రి శ్రీ ఎ.బలరామిరెడ్డి, మరో ముగ్గురు కాంగ్రెసుసభ్యులు వ్యతిరేకించారు.

ప్రతిపక్ష సభ్యులు ఈవాడు పాఠశాలలు సరిగా నిర్వహించబడడం లేదని విమర్శించి పాఠశాలా నిర్వహణలో టీచర్ల భాగస్వామ్యాన్ని డిమాండు చేశారు విద్యావ్యవహారాలన్నీ ప్రభుత్వం, ప్రజలు, టీచర్ల కైపాఠశాల సంఘాల నిర్వహణలో ఉంచాలని వీరు కోరారుకూడా. ప్రయివేటు మేనేజ్‌మెంటులోఉన్న పాఠశాలల్ని కూడా స్వాధీనపరుచుకోవాలని శ్రీ టి.వి.వి. కూర్మాచార్యులు (నే.కె) సవరణ తెచ్చారు. విద్యాసంఘాల ఏర్పాటు దాకా ఆగకుండా తక్షణమే పరిషత్తులు, సమితుల నుండి పాఠశాలల్ని ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని శ్రీ వి.వి. రాఘవాచారి (నే.కె)కోరారు.

శ్రీ ఎం.సుబ్బారెడ్డి (కాం)మాట్లాడుతూ జిల్లాపరిషత్తులు, పంచాయతి సమితులు అనధికార సంఘాలేనని టీచర్లకు ప్రాతినిధ్య మిచ్చినంతమాత్రాన అంతా ఒటు పడియం కాలేదనీ అన్నారు. వివిధమైన తీవ్రమార్పులకు గాని ఈఅత్యవసర పరిస్థితి అనువైన సమయంకాదని శ్రీ తోలేటి కనకరాజు (కాం) అన్నారు.

విద్యావిధానం, విద్యావ్యవహారాల నిర్వహణల అభివృద్ధి ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తిస్తున్నదనీ కేవలంవిద్యా సంఘాలు ఏర్పడినంతమాత్రాన పరిస్థితులు బాగుపడవనీ విద్యామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయశిక్షణ పాఠశాలల్ని శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కొరతగా ఉన్నందున కొంతకాలము మాత్రాలని ప్రభుత్వం భావిస్తున్నట్లుగాయన చెప్పారు.

మూడు విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులు

అంతర్ విశ్వవిద్యాలయాల బోర్డు స్థాయీ సంఘం విమర్శ

న్యూఢిల్లీ, నవం 26

నిన్న ఇచ్చట సమావేశమైన అంతర్ విశ్వవిద్యాలయబోర్డు స్థాయీ సంఘం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన మూడు విశ్వవిద్యాలయాల సవరణ బిల్లుల విమర్శించింది. ఈ సమావేశానికి డాక్టర్ సి-వి-రామస్వామి అయ్యర్ అధ్యక్షత వహించారు.

విద్యా విషయాలపై యూనివర్శిటీలకు అదేశాలనిచ్చే అధికారాన్ని రాష్ట్రప్రభుత్వం తీసుకొనడం విశ్వవిద్యాలయాల స్వయంపాలనా ప్రతిపత్తికి భంగకరమని ఇట్టి శాసనాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించడం వల్ల ఆ రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలు ఈ బోర్డు సభ్యత్వానికి అనర్హమవుతాయని ఈ స్థాయీ సంఘము అభిప్రాయపడింది.

ఇదే విధంగా వైస్ ఛాన్సలర్‌లను తొలగించే అధికారం ఛాన్సలర్ లేక ప్రభుత్వం కల్గిఉండటం గూడా విశ్వవిద్యాలయ స్వయంపాలన ప్రతిపత్తికి భంగకరమని ఈ సంఘం తలుస్తున్నది.

జూనియర్ వ్యవసాయ పాఠశాలలు

నాగార్జునసాగర్‌లో ఏర్పాటుకు తలంపు

న్యూఢిల్లీ, నవంబరు 26

సెకండరీవిద్యాస్థాయిలో విద్యార్థులను వారి అభిరుచులను ప్రయోజన పూర్వకంగా మళ్ళించే పథకము కింద నాలుగో ప్రణాళికలో జూనియర్ వ్యవసాయ పాఠశాలల ఏర్పాటుకు అవకాశము కల్పిస్తున్నట్లు రాజ్యసభలో విద్యామంత్రి శ్రీ చాగ్లా చెప్పారు.

ఉన్నత పాఠశాలా విద్య అయిపోయిన తర్వాత మామూలు కాలేజి విద్యచదివి ఉద్యోగాలులేక బాధపడే కన్న విద్యార్థులకు వ్యవసాయరంగంలో శిక్షణ ఇచ్చి మంచి రైతులుగా మార్చేందుకు ఈజూనియర్ వ్యవసాయ పాఠశాలలు ఉద్దేశించబడుతున్నాయి.

వడగండ్ల వర్షంవల్ల దెబ్బతిన్న పంట

హైదరాబాద్, నవం 26

తెలంగాణా ప్రదేశంలో 1965 ఏప్రిల్ మొదటివారి దవవాహాల్లో సంభవించిన వడగండ్ల వర్షంవల్ల 9 08 528 55 రూపాయల పంట నాశనమైందని అంచనా వేయబడ్డదని రెవిన్యూమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి వాత మూలకంగా శాసనసభకు ఒక సమాధానమిచ్చారు. ఈ విధంగా నష్టపడినవారికి 17,986.12 రూపాయలు రెమిషన్ ఇవ్వబడిందని మొత్తంమీద వరంగల్, మెదక్, నల్గొండ, హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాలలో 78 గ్రామాలు దెబ్బతినడానికి వర్షపు వల్ల దెబ్బ తిన్నాయని ఆయన వివరించారు.

యుద్ధ విరమణ ఉల్లంఘనలు మానడం ముఖ్యం

భుట్టోకు మాస్కోనాయకుల తెలివిడి

న్యూఢిల్లీ, నవంబరు 26

భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ల సమావేశం జరుగడానికి ముందు పాకిస్తాన్ యుద్ధవిరమణ ఉల్లంఘనల్ని నిలిపి వేయాల్సిన అవశ్యకత ఉన్నదని రష్యా ప్రధాని కోసిగిన్, విదేశాంగ మంత్రి గ్రోమికోలు పాక్ విదేశాంగ మంత్రి భుట్టోకు స్పష్టపరిచినట్లు తెలుస్తున్నది.

నేటి ఉదయము జరిగేసమన్, విద్యుచ్ఛక్తి శాఖల రాష్ట్ర మంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రధాని శ్రీ శాస్త్రి తగు సమరస వాతావరణంలో సమాలోచనలు సాగడానికి యుద్ధవిరమణ ఉల్లంఘనలు ఆగిపోవడం ముఖ్యమని కూడా తెలియ జేశారు.

మాస్కోలోని దౌత్య వర్గాలు తెలిపిన అంశాన్నిబట్టి ఈ ఉద్దేశాన్నే మాస్కో నాయకులు భుట్టోకు తెలిపినట్లు వెల్లడైంది.

సోవియట్ ప్రధానితో టి. ఎన్. కౌల్ సమావేశం

మాస్కో, నవం 26

నిన్న భారత రాయబారి టి. ఎన్. కౌల్ సోవియట్ ప్రధాని కోసిగిన్‌ను కలిశారు. తాష్కెంట్‌లో సోవియట్ ప్రభుత్వం ఏర్పరచే భారత ప్రధాని పాకిస్తాన్ అధ్యక్షుల సమావేశం సందర్భంగా కౌల్ కోసిగిన్‌ను కలిశాడని తలచబడుతున్నది.

నిన్న పాక్ విదేశాంగ మంత్రి భుట్టో సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికోతో మూడు గంటల సేపు సమావేశమైనాడు,

లండన్‌లోని భారత హైకమీషన్‌లో తారిఖ్ అబ్దుల్లా ఉద్యోగం

రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవం 26

షేక్ అబ్దుల్లా కొడుకు తారిఖ్ అబ్దుల్లాకు జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వముగాని ఎట్టి స్కాలర్ షిప్‌ను ఋణాన్ని ఇవ్వలేదని అతనికి బిటిఎస్‌లో భర్తులకై 150 పౌండ్ల విదేశీ మారక ద్రవ్యం మంజూరు చేయబడిందని నేడు రాజ్యసభలో ఎ. బి. వాజ్‌పాయ్ వేసిన ప్రశ్నకు హోంవ్యవహారాల మంత్రి శ్రీ సుఖులాల్ హాథీ తెలిపాడు.

తారిఖుఅబ్దుల్లా గత సంవత్సరము భారత ప్రభుత్వము పాస్‌పోర్టు మీదనే బిటన్ వెళ్లాడని 1934 డిసెంబర్ నుండి ఈ సంవత్సరం మార్చి వరకు భారత హైకమీషన్‌లో క్లర్కుగా పనిచేశాడనీ తారిఖ్ అబ్దుల్లా ఉద్యోగమివ్వబడిందని హాథీ తెలిపాడు.

భారత హైకమీషన్‌లో ఉద్యోగం ఉదగానేఆతనిని పాకిస్తాన్ ప్రతినిధివర్గం లో చేర్చుకొనడం జరిగిందన్న సమాచారం సరికాదని ఆతను సెలవు పై వెళ్ళగా ఉద్యోగంనుండి తొలగించబడినవాడని, గత అక్టోబరులో తారిఖు న్యూయార్కు వెళ్లాడని హాథీ చెప్పారు.

ఇప్పటికి 1650 సార్లు పాకిస్తాన్‌చే యుద్ధ విరమణ ఉల్లంఘనలు

న్యూఢిల్లీ, నవంబరు 26

సెప్టెంబరు 23న ఇండియా - పాకిస్తాన్‌లమధ్య యుద్ధవిరమణను అమలు చేస్తూ ప్రకటన జరిగిన నాటినుండి ఇప్పటివరకు యుద్ధవిరమణను పాకిస్తాన్ 1650 సార్లు ఉల్లంఘించింది. ఇందులో 186 ఉల్లంఘనలు పాక్ విమానాలు భారత వాయు పరిధిని ఉల్లంఘించిన సంఘటనలకు చెందినవి.

రంగాలవారిగా ఈ యుద్ధవిరమణ ఉల్లంఘనల వివరాలు ఇలాఉన్నాయి: లాహోర్ 696, సియాల్‌కోట 160, రాజస్థాన్ 122, జమ్మూ-కాశ్మీర్ 672.

పంజాబ్ ప్రాంతంలో పాకిస్తాన్ అత్యధిక సంఖ్యలో యుద్ధ విరమణోల్లంఘనలు కావించింది, రాజస్థాన్ రంగంలో అత్యధికంగానష్టాలుపొందింది

భారీయెత్తున యుద్ధ సామగ్రి, ఆయుధాలు, శకటాలు లభించడమే కాక రాజస్థాన్ రంగంలోమనసైనికులు యుద్ధ విరమణను ఉల్లంఘించిన పాక్ సైనికుల్ని నిరోధిస్తూ 80 మందిని చంపారు. మరో 70 మందినిసైదీలుగా పట్టుకున్నారు.

గోవాలో వర్షాలు

పాంజిమ్, నవం 26

దాదాపు మూడు నెలల తర్వాత గోవాలోని పెక్కుప్రాంతాలలో నిన్న రియు గతరాత్రి వర్షంపడింది.

నేటి ఉదయ 8-30 తో ముగిసిన 24 గంటలలో 2 4మిల్లిమీటర్ల వర్షం కురిసినట్లు పాంజిమ్ అబ్జర్వేటరీ రికార్డుచేసింది- ఇంకా ఆకాశం మేఘావృతమై ఉన్నది.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్

1966 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

పండ్లు, కూరలు, పైరుల ప్రదర్శనం: 1966 జనవరి 1, 2, 3 తేదీ: మీరు పెంచిన కూరలు 12" సైజుగల కొట్లలోవుంచి ప్రదర్శనకు పంపవలెను. కివన్‌గార్డెన్, ద్రాక్షతోటల పోటీ ఆఖరుతేది 20-1-1966.

ప్రాస్పెక్టసుకు దరఖాస్తుచేయండి:

గౌరవకార్యదర్శి:

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

ముకరంజాహిరోడ్, హైద్రాబాద్-(ఆం.ప్ర)

(EX 68-5)

సివిల్ ఏరోడ్రోమ్

బేగంపేట

బేగంపేట ఏర్‌పోర్టులో మరూరు 68 ఎకరముల వ్యవసాయ భూమిని 1-1-66 నుండి 5 సంవత్సరములకు కౌలుకొరకు బేగంపేట ఏరోడ్రోమ్ ఆఫీసర్ కార్యాలయములో 30-11-65 ఉ॥ 11-0 గం॥ బహిరంగ వేలం చేయబడును. పాటలు వార్షిక పద్ధతులపై వుండును. ఎక్కువపాటలో 50 శాతం వెంటనే నగదులో జమాలు చేయబడును. మిగతా సైకం ఏ కారణము చూపక ఏ పాట అయిన లేక అన్నిపాటలు నిరాకరించుటకు హక్కు కలిగియున్నట్టి డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, న్యూఢిల్లీ నుండి తుదిఆమోదం వచ్చినవెంటనే దెల్లించవలెను. ఇతర వివరములు ఏరోడ్రోమ్ ఆఫీసర్ నుండి పని రోజులలో ఉ॥ 11-0 నుండి 4-0 గం॥ మధ్యన పొందవచ్చును.

DA-7(107)/65

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీస్

హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో అనుమతిపొందిన తేదీనుండి 2 సంవత్సరముల కాలము సైకిల్ స్టాండు నిర్వహించుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ పత్రములు డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) నుండి పరిరోజులలో రు. 2/- చెల్లించి పొందవచ్చును. టెండర్లు రిజిష్టర్డు పోస్టు తిరుగు రసీదు ద్వారా కాని లేక నికింద్రాబాద్ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ కార్యాలయములో ప్రత్యేకంగా సీలు చేయబడిన పెట్టెలో కాని వుంచవచ్చును. టెండర్లు డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్‌కు అడ్రసుచేస్తూ సీలుచేసి కవరుపైన "హైదరాబాద్ స్టేషన్‌లో సైకిల్ స్టాండుకు టెండర్" అని పేర్కొని అట్టి వాటిని 8-12-65 లోపు కార్యాలయమునకు అందజేయవలెను. టెండర్లు 10-12-65 న తెరువబడును.

ఇతర వివరములకు సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్‌ను సంప్రదించండి.

చైనా-పాకిస్తాన్‌లు ఇండియాను నీరసింప చేయ జూస్తున్నాయి

ప్రధాని శ్రీ శాస్త్రి ప్రసంగం

న్యూఢిల్లీ, నవం 26

చైనా, పాకిస్తాన్ ఏకమై మన దేశ సమగ్రతను పటిష్ఠతను నీరసింప తెయ్యాలని కుతంత్రాలు పన్నుతున్నారని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు. ఇట్టి పరిస్థితుల్లో మనము మరింత పటిష్ఠమై వారి నవాలు నెదుర్కొనడము తప్ప మనకు గత్యంతరం లేదని ఆయన అన్నారు.

చైనా యెడల కాని, పాకిస్తాను యెడలకాని మన శేలాటి దురభిప్రాయాలు లేవు. మనము ఇతరుల దేశములో ఒక్క అంగుళ భాగమైనా ఆక్రమించాలను ఉద్దేశముతో పోరాడడము లేదని ఆయన నొక్కివక్కాణించారు. కాని మన భూభాగములో ఒక్క అంగుళమైనా ఇతరుల స్వాధీనము చేయకూడదని కూడా ఆయన వ్యక్తపరిచారు.

సరిహద్దు తగాదాలున్న వాటిని సంప్రదింపులతో పరిష్కరించుకోగలమని కూడా ఆయన అన్నారు.

బలం ఉపయోగించి కాశ్మీరును స్వాధీనపరచుకో వచ్చునను అభిప్రాయము పాకిస్తాన్ కున్నంతకాలము, ఇండియాకు బలాన్ని బలంతో ఎదుర్కోడము తప్ప గత్యంతరం లేదని శ్రీ శాస్త్రి అన్నారు.

గిగ్‌నూర్‌లో ముస్లింల సమావేశము

విజయవాడ, నవం 26

విజయవాడకు 8 మైళ్ళ దూరములో ఉండు గగ్‌నూర్‌లో ముస్లిములు ఇటీవల ఒక సమావేశం జరిపారు. ఆంధ్రప్రదేశ్ ముస్లిము యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ షెరీఫ్ ఐ. హుస్సేన్ అహమ్మదు అధ్యక్షత వహించారు.

డా॥ షేక్ హుస్సేన్, శ్రీ మహమ్మదు ఖానిమ్, శ్రీ అబ్దుల్ అజీజ్ పాకిస్తాన్ దురాక్రమణను నిరసిస్తూ ప్రసంగించారు.

అధ్యక్షుడు మాట్లాడుతూ తూర్పు బెంగాల్ ప్రజలు, ఫక్తూన్‌లు తాము పాకిస్తాన్ నుండి విడిపోవాలన్న కృషికి మనమువ్వత్తు నియ్యాలని. పాకిస్తాన్ ప్రభుత్వము ఇండియాపై తమసంపూర్ణ మతవిరక్తమైనదని పాకిస్తాన్ ప్రజలను మభ్యపెట్టుతున్నదని అన్నారు.

భూస్వామి మహమ్మద్ ఇబ్రహీం జాతీయ రక్షణనిధికి 116 రూపాయలు విరాళముగా ఇచ్చారు.

శ్రీ యం. ఎ. రవూఫ్ వందన సమర్పణ చేశారు.

చాంద్ర విశ్వావసు సం॥
మార్గశిర శుద్ధ చవితి
వ 2-21 పూర్వాషాఢ ఉ 8-39
సావ 5-32 మొ: 7-19 వరకు
శూన్య తిథి
(శాలివాహన శకము: 6-9-1887)
27-11-1965 శనివారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

27 నవంబరు 1965 శనివారం

శ్రీ వినోబా హెచ్చరిక

—o—

మూడు నాలుగు రోజుల క్రిందట లోకసభలో

ఆహార శాఖకు చెందిన పెద్దలు ప్రకటించిన వివరాలను గమనించినప్పుడు మనము ఆహార రంగములో యెంతటి ఘోరమైన వైఫల్యాన్ని యెదుర్కొనుచున్నామో, సంవత్సరాల కాలము నుండి మన నాయకులు కంఠశోషగా ప్రజలమీద విరజిమ్ముచున్న ఉపన్యాసాలు, నినాదాలు యెంత సులభముగా గాలిబుడగలవలె తేలిపోయినవో స్పష్టము కాగలదు. కేంద్ర ప్రభుత్వ ఆహార మంత్రిత్వశాఖలోని ఉపమంత్రి మూడు నాలుగు రోజుల క్రిందట మన "ఘన విజయాలను" గురించి లోకసభలో తెలిపిన వివరాలను ఆకలితో అలమటించుచున్న ప్రజలందరు జాగ్రత్తగా గమనించవలసియుండును; 1947 నుండి భారతదేశము ఉ॥ 4 కోట్ల రూపాయలకు సమానమైన విదేశీ మారకద్రవ్యాన్ని ఆహార ధాన్యాల దిగుమతి కొరకు వెచ్చించినదని ఆహార శాఖ ఉపమంత్రి వెల్లడించినాడు; అంటే దాదాపుగా మన మొదటి పంచవర్ష ప్రణాళిక మీద ఖర్చు చేసిన డబ్బుకు సమానమైన డబ్బును మనము ఆహార ధాన్యాల దిగుమతుల కొరకు వెచ్చించడము జరిగిన దన్నమాట.

ఇంతకంటెనూ హృదయ విదారకమైన, శోచనీయమైన విషయము యింకొకటున్నది; కేంద్ర ప్రభుత్వ ఆహార శాఖ ఉపమంత్రి లోకసభలో వెల్లడించిన వివరాల ప్రకారము 1956 నుండి పి యల్. 480 దిగుమతులు రోజురోజుకు పిశాచమువలె పెరిగి పోవుచున్నవి; అనగా పి. యల్. 480 దయాదాక్షిణ్యాల మీద బ్రతుకవలసిన పరిస్థితులు రోజురోజుకు మరింత తీవ్రము కావడానికి మాత్రమే మన "అధికోత్పత్తి" పథకాలు, ఉపన్యాసాలు దోహదము చేసినవని తేటతెల్లమగుచున్నది. వాస్తవిక పరిస్థితులు యీ విధముగా ఉండగా, ఆకలి విలయ స్వరూపము దాల్చుచుండగా, మనము మన పథకాల, ఉపన్యాసాల నిష్ప్రయోజకత్వాన్ని గుర్తించక పోవడము, "స్వయం సమృద్ధి సాధన"వంటి కుష్ఠ ప్రియాలను వల్లించడము విదేశాలకు హాస్యాస్పదముగా కనుపించడములో ఆశ్చర్యము లేదు. మొత్తము మన వ్యవహారాలే విడూషకత్వముగా తయారయినవేమోనని కొందరికి అనమానము కలుగుచున్నది.

రెండు సంవత్సరాల కాలములో ఆహార రంగములో స్వయంసమృద్ధి సాధ్యము కాగలదని, మనము ఆహార ధాన్యాలను గూడా ఎగుమతి చేయగలమని పన్నెండు సంవత్సరాల క్రిందట అప్పటి ప్రధాన మంత్రి చెప్పిన మాటలను ఆచార్య వినోబాభావే యిటీవల జ్ఞాపకము చేసినారు. ఆహార రంగములో ముంచుకొని వస్తున్న సంక్షోభాన్ని గమనించిన ఆచార్య వినోబాభావే, "మన ప్రణాళికా విధానాన్ని చైనా, పాకిస్తాన్‌లు నిశ్చయించుచున్నవని, మనము మన బడ్జెట్‌ను తయారు చేసుకోలేకపోవుచున్నామని....మన సైనికులకు గూడా తుపాకులకంటె తిండి చాల ముఖ్యమైనదని" తమ తీవ్ర అసంతృప్తిని ప్రకటించినారు. నిజానికి చైనా, పాకిస్తాన్‌ల పేరు మీద మనము మన అంతరంగిక పరిమాణాలను, సమస్యలను మరచిపోయెడి సూచనలు కనుపించుచున్నవి. ఈ రోజు ఆహార రంగములో యింతటి విషమ పరిస్థితి యేర్పడడానికి, కరువు కాటకాలు విజృంభించడానికి కారణము యే పనులు చేయవలసిన వారు ఆ పనులను ఆ సమయాలలో శ్రద్ధగా చేయక పోవడమే. కొన్ని రాష్ట్రాలలో యెకరానికి పంటరాబడి తగ్గిపోయినదని, చాల రాష్ట్రాలలో తీసుక రావలసినంత భూమిని సాగు బడిలోనికి తీసుకరాలేదని, భూ సంస్కరణలు సరిగా అమలు జరుగలేదని, వ్యావసాయిక పథకాలు సక్రమముగా, సమర్థవంతముగా అమలు జరుగలేదని అందరికి తెలియును. "ధాన్యాగారమని" పిలువబడుచున్న ఆంధ్రప్రదేశ్‌లోనే చాల ప్రాంతాలు కరువు, కాటకాలకు నిలయముగా రూపొందిన వన్న చోమన వ్యావసాయిక అభివృద్ధిని గురించి మరొక మాట చెప్పవలసిన పనిలేదు. ఇందుకు కారణము మన ఆహార ఉత్పత్తి మీద, ప్రజల ఆకలి బాధ మీద సరియైన శ్రద్ధలేకపోవడమే. పవిత్రమైన ఉన్నత విద్యా సంస్థల వ్యవహారాలలో జోక్యము కలిగించుకొని వాటి మీద పెత్తనము నడుపడములో మనకున్న శ్రద్ధాసక్తులు ప్రజల దైనందిన సమస్యల విషయములో మృగ్యముగా కనుపించుచున్నవి. ఆర్థిక పరిస్థితులు యీ విధముగా పరిణమించి మన ప్రజాస్వామ్యము శైథిల్య దశలోనే యిటువంటి వికృత రూపాలను ధరించినచో భవిష్యత్తు యిక యే విధముగా నుండగలదో ఊహించవచ్చును.

—....

హరిజన కాలనీల నిర్మాణం నిలుపుదల

శాసనసభలో శ్రీమతి సదాలక్ష్మిచే కారణాల వివరణ

హైదరాబాదు, నవంబర్ 26

రెండో పంచవర్ష ప్రణాళికా కాలంలో హరిజనులకోసం ప్రారంభించబడిన కాలనీల నిర్మాణం కొన్నిచోట్ల నిలిపివేయబడిందని నేడు శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పౌరసరఫరాల మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి చెల్లడించారు.

ఈ గృహనిర్మాణం ఆగిపోవడానికి మంత్రిణి కారణాలను వివరిస్తూ, కొన్నిచోట్ల సామగ్రిలభించక, సరైన స్థలము దొరకక, లేఅవుటిలపై టవున్ ప్లానింగ్ డైరెక్టర్ అమోదము రాక పోవడము, కార్మికుల సహకారంలేక, మరికొన్నిచోట్ల ప్రారంభకులు అశ్రద్ధవల్ల కాలనీల నిర్మాణమునిలిచి పోయిందని చెప్పారు.

కర్నూల్ జిల్లాలోని పాలకొల్లు గ్రామంలో హరిజనుల గృహనిర్మాణం కోసం స్థలాన్ని సేకరించిన తర్వాత హరిజనులకు ఆభూమిని పంచి పెట్టేముందు అస్థలం యజమాని అభ్యంతరం చెబుతూ ప్రభుత్వానికి పిటిషన్ పెట్టుకున్నాడని, దానిపై రిట్ పిటిషన్ పెట్టుకోగా అది ప్రస్తుతం హైకోర్టులో పెండింగ్‌లోవుందని శ్రీమతి సదాలక్ష్మి వివరించారు.

అమ్మకంపన్ను 2శాతం నుండి 3 శాతానికి హెచ్చింపు

హైదరాబాద్, నవం 26

ఇంతకుపూర్వము 2 శాతముగా యుండిన అమ్మకంపన్ను 3 శాతానికి హెచ్చించిన బిల్లును అత్యవసర గడియలో ప్రచురించి శాసన సభ్యులకు సర్క్యులేట్ చేయబడింది.

రాష్ట్రంలోని మొదటి గుత్త అమ్మకపు దారుడు బియ్యాన్ని క్రయించునపుడు రూపాయకు 4 పైసలున్న అమ్మకపుపన్ను 6 పైసలకు హెచ్చించాలని ఒకనిబంధన ఈబిల్లులో నమోదు పరచబడింది.

రాష్ట్రములోనే విక్రయింపబడి రాష్ట్రములోనే వినియోగింపబడిన బియ్యపు అమ్మకాలపై రూపాయకు 2 పైసలు రిబేటు ఇవ్వబడునని ప్రభుత్వము తీర్మానించింది.

ఇదేవిధంగా రెండవ షెడ్యూలును సవరిస్తూ వడ్ల అమ్మకంపై కూడా పై పరిస్థితుల్లో అమ్మకంపన్ను 2 పైసలు పెంచబడి రాష్ట్రంలోనే వినియోగింపబడ్డప్పుడు రూపాయకు 2 పైసలు రిబేటు ఇవ్వబడును.

"వ్యాపారము" అనుపదాన్ని నిర్వచిస్తూ కల్లబ్బుల లావాదేవీలు కూడా వాటికి లాభాలు సంపాదించు ఉద్దేశ్యము లేకపోయినను ఈనిర్వచనంలో చేర్చబడ్డాయి. ఇంతవరకు వీటి లావాదేవీలపై పన్ను లేకుండినది కాని ప్రస్తుత సవరణ ప్రకారం వీటి లావాదేవీలపై కూడా పన్ను విధింపబడును.

దక్షిణ రాష్ట్రాల ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శులు ఇటీవల సమావేశమై అమ్మకంపన్ను ఈ రాష్ట్రాలన్నిటిలో ఒకే విధంగా ఉండిన బాగుండునని అభిప్రాయపడి అమ్మకంపన్ను 2 శాతము నుండి 3 శాతానికి పెంచాలని ఆమోదించారని ఆమేరకు అమ్మకంపన్నులో ఈ హెచ్చింపు తీర్మానింపబడింది.

గృహ వసతుల నిర్మాణం

న్యూఢిల్లీ, నవం 26

ఆర్థిక యిబ్బందులవల్ల, తత్ఫలితంగా నిర్మాణాల కార్యక్రమాన్ని చాలా వరకు కుదించడంవల్ల, ప్రస్తుతానికి, శిథిలావస్థలోవుండి, పగుళ్లలో అయినా కూలిపోయే ప్రమాదం వున్న భవనాలను మాత్రమే పడగొట్టాలని కేంద్ర నిర్మాణ, గృహ నిర్మాణ వ్యవహార మంత్రిత్వ శాఖ నిర్ణయించిందని తెలుస్తోంది. తక్కిన వసతుల విషయంలో, అది మరో రెండు, మూడేళ్ల పాటు నివాస యోగ్యంగా వుండదానికి అనువుగా కనిన స్థాయిలో అతి ముఖ్యమైన మర్మమతులను మాత్రమే సాగించాలని కూడా యీ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

ఇక, జనరల్ పూల్‌లోని వసతుల విషయంలో, యిదివరకే పని సాగుతున్న గృహ నిర్మాణ పథకాలు మాత్రమే కొనసాగించబడతాయి.

× ...

పాకిస్తాన్ దురాక్రమణ ప్రతిఘటనకై రుద్రహోమములు

(స్వ.వి.)

తెనాలి, నవం 26

తెనాలి శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి వారి ఆలయములో ప్రతి ఆదివారము పాకిస్తాన్ దురాక్రమణ ప్రతిఘటించుటకై అస్త్రశస్త్రధారియై సంపద పెంపొందింపజేయుటకు శ్రీ కోటంరాజు కృష్ణారావు శ్రీ కృంగేరి శ్రీవిరూపాక్ష శ్రీపీఠము కార్యనిర్వాహకుల ఆధ్వర్యమున రుద్రహోమములు జరుపబడుచున్నవి. ఈమని సమితిలోని దొంతలూరు గ్రామంలో శ్రీ పుష్పాలక్ష్మి నరసింహమూర్తి (వంశపారంపర్యపు) గారి అధ్యక్షతన దేశారిష్ట నివారణార్థము శాస్త్రీక మానసములో లక్ష బిల్వార్చన సహస్ర లింగార్చన ఏకాహములు జరుపబడినవి.

— —

కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన మహోత్సవం

తెనాలి, నవం 26

గుంటూరుజిల్లా తెనాలి గ్రామములో వేంచేసియున్న శ్రీ పర్వత వర్ధని సమేత రామేశ్వరస్వామివారికి (గంగానమ్మపేట పాత శివాలయం) స్వస్తి శ్రీ విశ్వావసునామ సంవత్సర మాఘ శు 10లు మంగళవారము 1966వ సంవత్సరము ఫిబ్రవరి 1వ తేదీ వరకు 100రోజులు ప్రతినిత్యము మహోన్నత పూర్వకముగా రుద్రాభిషేకము, లక్షబిల్వార్చన, శ్రీ అమ్మవారికి లక్షకుంకుమార్చన, సుందరకాండ పారాయణము శ్రీ సూర్యనమస్కారములు చండీపారాయణ భగవద్గీత. వేదపారాయణ హరికథా కాలక్షేపము చేశారు. దేవ జగత్ కళ్యాణార్థం శాంతికొరకు చేయబడుచున్నవి.

— ...

పాక్ సైనికుల దురాగతం

అగర్తలా, నవం 26

త్రిపురాలోని సోనాపూర్ గ్రామములోకి పాకిస్తాన్ సాయుధ సైనికులు ప్రవేశించి ఒక భారతీయుని లేవనెత్తుకు వెళ్ళారు.

సైన్యంలో వివిధ ఉద్యోగాలు

అభ్యర్థుల రిక్రూటుమెంటు

మద్రాసు, నవంబరు 26

సైన్యంలో వివిధ తరగతులకు చెందిన ఉద్యోగాలలో అభ్యర్థులను చేర్చుకొనే నిమిత్తం ఈ నెల 29 వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరులోనూ, మద్రాసు రాష్ట్రంలో కడ్డపూరు (ఉత్తరం)లోనూ రిక్రూటుమెంటు జరుగుతుంది.

సైనికదళంలో గుమాస్తా ఉద్యోగాలకూ, అవరేటరు ఉద్యోగాలకూ వడ్లి పాపులలో ఉద్యోగాలకూ అభ్యర్థులను చిత్తూరులో యీనెల 29తేదీలో చేర్చుకుంటారు. ఈ ఎంపిక చిత్తూరులో పబ్లిక్ వర్క్సు శాఖ ఇన్ స్పెక్షను బంగళాలోనూ, నెల్లూరులో మాజీ సైనిక శిక్షణ కేంద్రంలోనూ జరుగుతుంది.

అభ్యర్థులు ఎస్. ఎస్. ఎల్ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. వారికి శరీర దార్ఢ్యానికి సంబంధించి ఈ క్రింది అర్హతలు కూడా ఉండాలి. ఎత్తు 5 అడుగుల పాలుగు అంగుళాలు, బరువు 115 పౌనులు, ఛాతీచుట్టు కొలత సాధారణ స్థితిలో 31 అంగుళాలు, శ్వాస బాగా పీల్చుకొన్నప్పుడు 33 అంగుళాలు ఉండాలి. ఈ పదవులలో చేరగోరే అభ్యర్థులు తమ ఎస్. ఎస్. ఎల్. సి. సర్టిఫికేట్లనూ, సత్ప్రవర్తనను ధృవీకరించే సర్టిఫికేట్లనూ తీసుకొని పైకేంద్రాలలో రహదారి బంగళాలకువచ్చి సైనిక శాఖ అధికారులను కలుసుకోవాలి.

సాగర్ కాలువ మునేరును దాటి పొడిగించే సమస్య

శాసనసభలో శ్రీ ఎస్. వివరణ

హైదరాబాద్, నవం 26

నాగార్జునసాగర్ కాలువను ఖమ్మం జిల్లాలోని మున్నేరు నదిని దాటి పొడిగించే అంశాన్ని రెండు ప్రత్యామ్నాయ ప్రతిపాదనల పరిశీలనలో తర్వాతనే నిర్ణయించబడుతుందని శాసన సభలో వ్యవసాయ- నీటిపారుదల మంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డి వెల్లడించారు.

శ్రీ ఎన్. ప్రసాదరావు (కమ్యూ) ప్రశ్న పెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి శ్రీ ఎస్. సుబ్బారెడ్డి సమాధానమిస్తూ సాగర్ ఎడమకాలువను మున్నేరు నది వరకు మాత్రమే ఉద్దేశించబడిందని ఇక స్థానికంగా కట్టే ఆయకట్టు ఇంకా మున్నేరును దాటి పొడిగించే కాలువ సమస్య పరిశీలనలో జరిగిన తర్వాతనే తేల్చబడుతుందని మొత్తముపై తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనముంటేనే ఆ పొడిగింపును ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు.

తన తీర్మానాన్ని ప్రవేశపెడుతూ సాగర్ ఎడమకాలువ పొడిగింపు పథకములో మార్పుతీసుకరావాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నదని ఆ పథకంవల్ల ఖమ్మం జిల్లాలోని చిత్తాని, మధిర తాలూకాలకు అధిక ప్రయోజనం ఉండగలదని శ్రీ ప్రసాదరావు వివరించారు.

తన నియోజక వర్గమైన కృష్ణా జిల్లాలోని తిరువూర్, నందిగామాలకు ప్రయోజనం చేకూర్చాలని కేంద్ర మంత్రి జాన్ కె.యల్.రావు ఈ కాల్వ పథకంలో మార్పును సూచించారని శ్రీ ప్రసాదరావు అరోపించారు.

గుంటూరుజిల్లాలోని పోరంబోకు భూమి పంపిణీ వివరాలు

శాసనసభలో రెవెన్యూ మంత్రి సమాధానం

హైదరాబాద్, నవం 26

గుంటూరుజిల్లాలో పన్ను విధింపబడిన పోరంబోకు భూమి 28,042.81 ఎకరాలు గలదని రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి శాసనసభకు వ్రాతమూలకమైన ఒక జవాబు అందజేశారు.

భూములులేని బీదవారికి 31,846 ఎకరాల ఇట్టి భూమిని పంచిపెట్టడమైంది. రాజకీయ బాధితులకు 8,784 ఎకరాలు ఇవ్వడమైంది.

ప్రాజెక్టులో మునిగిపోవునని అంచనా వేయబడ్డ 7,578 ఎకరాలభూమి ఇదులకు పంచిపెట్టబడలేదు.

2,167.87 ఎకరాల భూమి జవానులకుగాను ప్రత్యేకించబడిందని ఆ జవాబులో గుర్తింపబడింది

— —

ఎవరెస్టు ఎక్కిన తొలి నేపాలీయునికి భారత ప్రభుత్వ "పద్మ భూషణ" బిరుదు

ఖాట్మండు, నవం 26

ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మొట్టమొదటి నేపాలీయుడు పూడోర్జీకి భారత ప్రభుత్వం పద్మభూషణ బిరుదమిచ్చి సత్కరించడానికి నేపాల్ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని, రెప్రెజెంటేటివ్ కమాండర్ శ్రీ ఎస్. కోహ్లి వాయుకాశ్వాన ఎవరెస్టును ఎక్కిన భారత పర్వతారోహక బృందములో పూడోర్జీ కూడా సభ్యుడు.



ఈనెల 21 న జాతీయ ఫార్మసీ వారానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కమలా నెహరూ గరల్స్ పాలిటెక్నిక్ విద్యార్థినికి ముఖ్యమంత్రి బంగారు పతకాన్ని ఇస్తుండటాన్ని చూడనగును.

నేపాల్‌కు భారతదేశంతో డ్వాటు

ఉభయదేశాల ఆర్థిక సహకారానికి చిహ్నమని రాష్ట్రపతి రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, నవం 26

నేపాల్ ప్రజల ఆర్థికాభివృద్ధికి చేస్తున్న కృషిలో కొంత చేయూత నివ్వడానికి భారతదేశం ఉత్సుకతను చూపుతున్నదని ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ గతరాత్రి పేర్కొన్నారు.

నేపాల్ రాజదంపతుల గౌరవార్థము తాము ఇచ్చిన విందులో మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న ఈరెండు దేశాల ఆర్థిక సహకారానికి భారతదేశం ఇవ్వదలచే సహాయం కేవలమొక కార్యాక్రమము కాగలదన్నారు. ఉభయదేశాల స్నేహానం బంధాలు ఇంకా బలపడాలని శాంక్షించారు. నేపాల్ రాజు ప్రసంగిస్తూ భారతదేశం శాంతిశాముకత్వాన్ని ప్రశంసించారు. శాంతికిగూడా భరించితులుంటాయని యుద్ధం ఎట్టి సమస్యలనూ పరిష్కరించజాలదని అన్నారు. మనం శాంతియుతంగా మరగలుగ లేనప్పుడు ఇతర దేశాలు శాంతియుతంగా ఉండాలని చెప్పడంలో అర్థం లేదన్నారు.

.....

మైసూర్‌కు ఆహార ధాన్యాలు

పొరుగురాష్ట్రాలనుండి సరఫరా

బెంగుళూరు, నవం 26

మైసూర్‌కు ఆంధ్రప్రదేశ్ వెంటనే 8వేల టన్నుల బియ్యాన్ని సరఫరా చేయగలదని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్పకు తెలిపారు. ఒరిస్సా ప్రభుత్వము మైసూరుకు పెయ్యిటన్నుల రాగుల పంపింది. మరో 2వేల టన్నుల రాగుల త్వరలో పంపడానికి వాగ్దానం చేసింది. మద్రాసు ప్రభుత్వము ఆహారధాన్యాల విషయములో ఇబ్బందుల పడుతున్నా 15 వందల టన్నుల జొన్నల సరఫరా చేసింది. మద్రాసు వెయ్యిటన్నుల రాగుల కూడా పంపగలదు. పంజాబ్ 7వేల టన్నుల పప్పుల పంపడానికి వాగ్దానం చేసింది.

జాన్సన్‌తో అయూబ్-శాస్త్రి చర్చలు

డిసెంబరు, జనవరిలో జరిగే అవకాశం

వాషింగ్టన్, నవం 26

డిసెంబర్ 10వతేదీ లేక ఆ ప్రాంతములో పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రెసిడెంట్ జాన్సన్‌తో సంప్రదించుటకయి ఇక్కడికివస్తున్నాడు.

భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జనవరి 3వ వారములో జాన్సన్‌తో సంప్రదింపుల నిమిత్తం రాగలడని తలచబడుతున్నది.

వాషింగ్టంలో ఇండియా- పాకిస్తాన్‌ల నాయకులు డిసెంబర్ నెలలో సమావేశము కావచ్చును.

పాక్ సైనికుల వదలిన ఆయుధాల పట్టుబడి

అమృత్‌సర్, నవం 26

సరిహద్దు గుర్దాస్పూర్ ప్రజల నుండి అమృత్‌సర్ జిల్లా పోలీసు పెద్ద మొత్తంలో ఆయుధాలను పట్టుకున్నది. 18 రోజులపాటు జరిగిన ఇండియా-పాకిస్తాన్ పోరాట సందర్భంగా పారిపోతున్న పాకిస్తాన్ సైనికులు ఈ ఆయుధాలను ఇక్కడ వదలి వెళారు వీటిలో 15 బౌన్సింగ్ మెషీన్‌గన్‌లూ రెండు రెండంగుళాల వ్యాసపు ఫిరంగులు మూడు రికాయిల్‌లెస్ గన్‌లు 15 సెన్ గన్‌లు ఎనిమిది ఆటోమేటిక్ గన్‌లు 15 రైఫిళ్లు, తొమ్మిది చేతి బాంబులు 5 విస్ఫోటక కలవు.

పార్వతీపురంలోని నవరలు

సెన్సస్ ప్రచురించిన కొత్త గ్రంథం

న్యూఢిల్లీ, నవం 26

శ్రీకాకుళంజిల్లా పార్వతీపురము తాలూకాలోని కల్లిటి గ్రామం గిరిజనులయిన నవరలను గురించి సెన్సస్ డిపార్టుమెంటు ఒక కొత్త పుస్తకాన్ని ప్రచురించింది. నవరలు ఆంధ్రప్రదేశులో అనాది నుంచీ విశిష్టత నిలుపుకొన్న గిరిజనులు. వారు భాషలోనూ, ఆచార వ్యవహారాలలోనూ, సంస్కృతిలోనూ తమ విశిష్టతను నిలుపుకొన్నారు. వీరి జీవితాన్ని గురించి, వీరి ఆర్థిక స్థితిగతులను గురించి ఈ పుస్తకములో వివరించారు. మచ్చుకొక గ్రామం చొప్పున కుగ్రామాలను ఎంచి అక్కడి ప్రజల సాంఘిక, ఆర్థిక స్థితిగతులను పరిశీలించి ప్రచురిస్తున్న గ్రంథాల్లో ఇది పధ్నాలుగోది. ఇంతకు ముందు పద్నమూడు గ్రంథాలు ప్రచురితమైనాయి.

సెన్సస్ డిపార్టుమెంటు ఇటువంటి పరిశీలనలోనం మొత్తం 48 గ్రామాలను ఎంచుకుంది. ఒకే వృత్తిననుసరించే ఒకే కులంవారు అత్యధికులుగాఉన్న గ్రామాలు వీటిలో కొన్నిమ్మిది. షెడ్యూల్డు తరగతులలో దోమములు నివసించే గ్రామం ఒకటి షెడ్యూల్డు జాతులవారి గ్రామాలు 17 షెడ్యూలులో లేకపోయినా విశిష్టజాతులుగా నివసిస్తున్న సమంతులు, లోయదొరలు, మధురలు నివసిస్తున్న గ్రామాలు మూడుకూడా పరిశీలించినట్లు సెన్సస్ అధికారులు తెలిపారు. ఇవిగాక భిన్నజాతులు, భిన్నకులాలు, కలిసిమెలిసిఉంటూ చిరకాలము నుంచీ స్థిరసంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అనుసరిస్తున్న ప్రజలుండే పెద్ద గ్రామాలు 16 ఎంచారు. మొత్తము 48 గ్రామాలు. ఇవి ఒక జిల్లాకు చెందినవికావు. మదురై అరి జిల్లాల్లోనూ ఎంచినవి.

గ్రామీణ ప్రజల జీవన విధానాన్ని వివరముగా వివరించడముతోపాటు ఈ గ్రంథాలను ప్రచురిస్తున్నారు జనాభా లెక్కలను గ్రామ ప్రాంతాలకు సంబంధించినంతవరకు ఏ విధంగా అవగాహన చేసుకోవాలో వీటివల్ల తెలుస్తుంది. కొన్నికొన్ని గ్రామాలలో పరివర్తనలు ఎందుకు రావటంలేదో, కొన్నిటిలో మార్పులు ఎందుకు ఎలావస్తున్నాయో బోధపడుతుంది. వీటిని గమనించినట్లయితే మార్పులు లేక స్థిరంగా ఉండిపోయినట్లు కనపడే గ్రామాల్లో కూడ కాలాన్నిబట్టి లోలోపల మార్పులు రాకపోలేదని తెలుస్తుంది.

మొత్తం 46 గ్రామాల గురించిన గ్రంథాలలోనూ రెండింటిని 1964లో ప్రచురించారు. ఈసంవత్సరం ఇప్పటికి 12 గ్రంథాలు ప్రచురించారు సంవత్సరం ఆఖరులోగా మరో ఆరు ప్రచురిస్తారు. ప్రచురించిన వాటిలో నిజామాబాదు జిల్లాలోని కొత్త ఆర్మూరు గ్రామం గురించిన పుస్తకం, ఒకటుంది. ఈ గ్రామం పూర్తిగా వ్యవసాయముపైన ఆధారపడుతుంది గ్రామస్థులకు సంపన్నులు కొంత నిజాంస్వార్ కాలువ మూలంగా లభ్యమవుతుంది. ఈ గ్రామం ప్రజల ఆర్థిక జీవనాన్ని గురించి శ్రీ యస్. శేషయ్యంగార్ పరిశీలించారు. ఈపుస్తకాన్ని 1964లో ప్రచురించారు. ఇదేవిధంగా వరంగల్ జిల్లాలో కోయలు అనే షెడ్యూల్డు జాతివారు నివసించే మట్టెవాడ అనే గ్రామంగురించి ఒక పుస్తకం ప్రచురించారు.

ఆదిలాబాద్ జిల్లాలో కోలం అనే షెడ్యూల్డు జాతివారుండే లైండిగూడా అనే గ్రామం గురించీ, గోండులూ, ప్రధానులూ నివసించే భుర్నూరు గ్రామం గురించీ కర్నూలు జిల్లాలో చెంచులు నివసించే బైర్లుటి గూడెం అనే గ్రామంగురించీ, విశాఖపట్నం జిల్లాలో బగటలు, సమంతులు, కోండులు, కొండదొరల గురించీ పుస్తకాలు వెలువడ్డాయి.

తూర్పుగోదావరి జిల్లాలో పసర్లపూడి లంకఅనే దెల్లా గ్రామం గురించీ, నెల్లూరు జిల్లాలో వడవలు కట్టే పరిశ్రమకు పేరుపొందిన రెట్టమల గ్రామం గురించీ చక్కని వ్యాసాలతో గంథాలు వెలువడ్డాయి. మద్రాసువిశ్వవిద్యాలయం ఆర్థికశాస్త్ర విభాగము వారు 1917 మొదలు 1986 వరకూ పరిశోధించిన వ్యవసాయ గ్రామం ఉనగట్ల గురించి ఒకపుస్తకం వెలువడింది. ఆ తరవాత, అనగా 1986 తరవాత ఆ గ్రామం ప్రజలలో ఎలాటి మార్పులు వచ్చాయో, సెన్సస్ డిపార్

టెండర్లు

తామర, దురద, కురుపులకు • ఫిట్కిరి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు

ఈ దిగువ పనికి సీలువేయబడిన టెండర్లు మొదటితరగతి కంట్రాక్టర్లనుండి 28-12-65 వాలుగు గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి, వరంగల్ సర్కిల్, వరంగల్ గారిచే హన్మకొండలో గల వారి కార్యాలయములో తీసుకోబడును మరియు అదేరోజు 4-30 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్ వరంగల్ గారిచే లేదా వారిచే సూచింపబడిన వ్యక్తిచే తెరువబడును.

1. పని పేరు: వరంగల్ జిల్లా, మహబూబాబాదు తా॥ నాలంచ వాగుకు అడ్డముగా ఆనకట్ట నిర్మాణం మరియు కంబాలపల్లి గ్రామం పెద్దచెరువుకు ఫీడరుకాలువ నిర్మాణం.
2. కంట్రాక్టుపద్ధతి: లంప్ సమ్/
3. ధరావతు: రూ. 4,600/-
4. టెండరుఫారముల ఖరీదు: రూ. 14.28
5. దరఖాస్తుల ఆఖరితేది: 18-12-65
6. పని పూర్తిచేయుటకు కాలపరిమితి: ఒక సంవత్సరం

Sd/- (టి. భావనారాయణ)
సూపరింటెండింగ్ ఇంజనీర్,
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్, హన్మకొండ.

కార్యదర్శి కార్యాలయం

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తేది: 26-11-65

సప్లిమెంటరీ ఎజెండా

దారుషఫా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 29-11-65 సోమవారం సా॥ 3-0 జరుగనున్న మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో దిగువ ప్రతిపాదన పరిశీలించబడును.

66. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో రెండు రైఫిల్ శిక్షణ కేంద్రాల ప్రారంభించుటకు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎమ్. రామచంద్రయ్య ప్రతిపాదన.

కార్యదర్శి

సెంట్రల్ రైల్వే

దిగువ సుదాహరించిన పనికి 15-12-65 బుధవారం మధ్యాహ్నం 13-0 గం. వరకు వర్సంబేజ్ పద్ధతులపైన నిర్ణీతఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	పనియొక్క అంచనా విలువ	సెక్యూరిటీ ధరావతు డిపాజిట్	తొలించ వలసిన డిపాజిట్ మొత్తం పైకం	తొలించ వలసిన డిపాజిట్ పూర్తిచేయ పైకం	పూర్తిచేయ వలసిన గడువు
		రు.	రు.	రు.	
మౌలాలి, మౌలాలి-మల్కాజిగిరి మధ్య కొత్త ట్రాన్షిప్ యార్డుకు సంబంధించిన 12 యూనిట్స్ సైడ్ 1 క్వార్టర్స్ నిర్మాణం.	80,000/-	400/-	1,600/-	2,000/-	4 నెలలు

ఇతర వివరములు, టెండర్ ఫారముల ఖరీదు రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు నుండి పొందవచ్చును.

ప్రకటన

మహబూబ్‌నగర్ సబ్‌జడ్జి కోర్టులో

O. S. 18 of 1965

వాది .... వల్లూరు సత్యమ్మ
V/s
ప్రతివాదులు .... ఆర్. శంకరమ్మ వగైరా

ప్రతివాది NO. (8) కిష్టాచారి వ॥ గుండాచారి, వయస్సు 55 సం॥ సా॥ గద్వాల్.

వాది ప్రతివాదుల పై నంబరున తెలుపబడిన దావా వాయిదా 4-12-1965 తేది పగలు 11 గంటలకు మీరు సదరు కోర్టులో హాజరుఅయ్యి మనవి చేసుకొనవలెనని ప్రతివాది పరోక్షమునందు దావా తీర్మానించబడునని కోర్టువారి ఉత్తర్వు ప్రకారం తెల్పడమయినది.

ఇట్లు
రామరావు
వాది తరపు అడ్వొకేట్,
మహబూబ్‌నగర్

తేది. 23-11-65

10వ సంయుక్త వారం

ప్రసాద్ ప్రొడక్షన్స్:

✻ ఇల్లాలు ✻ (కలర్ బ్లాక్ & వైట్)

దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు
సంగీతం: కె. వి. మహదేవన్
పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్

కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ

తా॥ నూతన నటుడు కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, వాసంతి, చలం, చదలవాడ, అల్లు రామలింగయ్య,

జగత్-హైదరాబాద్, హై॥ రాజేశ్వర్-సికింద్రాబాద్

రోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు శ్రీరంగాక్ కరీంనగర్ రేపటినుండి: కృష్ణాటాకీస్ సూర్యాపేట

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

ఎరువుల అసంతృప్తి సరఫరా

శాసన సభలో ఆహారశాఖా మంత్రి విమర్శ

హైదరాబాద్, నవం 26

శాసన సభలో ప్రశ్నల సమయంలో ఆహారశాఖా మంత్రి శ్రీ ఎ-సి-సుబ్బారెడ్డి శ్రీ వెంకటేశ్వరరావుకు సమాధానమిస్తూ 1963-64 లో ఎరువుల పథకం కింద 69,91,156రూపాయలు ఋణాల కింద ఇవ్వబడిందని, 18,81,872 రూపాయలు మాత్రమే వసూలు చేయబడిందని, 1964-65లో 3,67,86,221 రూపాయలు ఋణాలివ్వబడి 53,63, 165 మాత్రమే వసూలు చేయబడిందని తెలియజేశారు

శ్రీయుతులు వేమయ్య, గోవిందరావు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ వివిధ జిల్లాల నుండి ఎరువుల సప్లయి చాలడంలేదని నివేదికలు వచ్చాయిని, ఎరువుల సప్లయి దేశమంతటికీ వారి నిల్వల నుండి కేంద్ర సప్లయి పూడ నందున మంత్రుల స్థాయిలో కేంద్రానికి ఎరువుల వెంటనే సప్లయి చెయ్యాల్సిందిగా కోరడమైందని మంత్రి తెలియజేశారు.

ఇదిగాక, బొంబాయి, సింధ్, మద్రాసు, శాతివాడ, మచిలీపట్నము రేవులకు ఉద్యోగులను వేరులోపంపి వెంటనే అవసరమగు కేంద్రాలకు ఎరువులు రవాణా చేయవలసిందిగా ప్రభుత్వము ఏర్పాటు చేసిందని ఈ విధంగా ఎరువులసప్లయి సజావులో చేయుటకు శాయశక్తులా కృషిజరుగుతున్నదని మంత్రి వివరించారు.

మంచినీటి సప్లయి పథకాలు

పంచాయత్‌రాజ్ మంత్రి డా॥ ఎం.యస్. లక్ష్మీనరసయ్య శ్రీ లక్ష్మణ స్వామి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రమంతటా మంచినీటి సప్లయి పథకాలకు ప్రజలివ్వవలసిన చందాలను ప్రభుత్వము రద్దుచేసి ఈక్రింది విధంగా ఆ పథకాలను నిర్వహించాలని ఆలోచిస్తున్నదని అన్నారు.

కూర్పు పశ్చిమ గోదావరి, గుంటూరు, కృష్ణాజిల్లాలు 75 శాతం గ్రాంటు 25 శాతము ఋణము, శ్రీకాకుళం, విశాఖపట్నం, అనంతపూర్, నెల్లూర్, కడప, చిత్తూరు, కర్నూలు జిల్లాలలో 87న్నర శాతం గ్రాంటు 12న్నర శాతము ఋణము తెలంగాణా జిల్లాలలో కూడా 87న్నర శాతము గ్రాంటు 12న్నర శాతము ఋణము.

మంచి నీరు దొరకు ప్రదేశాలను పరిశీలించి ఈ పథకాలను నిర్వహించుటకు ప్రభుత్వము ప్రత్యేకనిధిని ఏర్పాటు చేసిందని కూడా మంత్రి తెలియజేశారు.

దేవాలయ యాజమాన్యాలు

ధర్మాదాయ దేవాదాయాలమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ వేమయ్యకు సమాధానమిస్తూ రాష్ట్రములో 368 దేవాలయాలున్నాయనీ వాటికి సంబంధించి 100 ఎకరాల భూములున్నాయని వ్యక్తపరిచారు.

పనో కొన్ని దేవాలయాలలోతప్ప మిగతా అన్నిచోట్ల పరిస్థితులు చక్కగా ఉన్నాయని, యెక్కడైనా తప్పిదాలున్నవాటిని చక్కబెట్టుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, అట్టు చక్కబడని కేసులలో యజమానులపై చర్యతీసికొని దేవాలయయాజమాన్యమును సక్రమముగానడుపుటకు ప్రత్యేక ఉద్యోగులు ఏర్పాటు చేయబడుతున్నారని మంత్రి వివరించారు.

డిపార్టుమెంటు ఇన్‌స్పెక్టర్లు అప్పుడప్పుడూ దేవాలయాలకు వెళ్ళి పరిస్థితులు నేరులో గమనిస్తున్నారని యజమానుల నుండి ఆదాయ వ్యయాల లెక్కలను తెప్పించబడి పరిశీలింపబడుతున్నాయని మంత్రి అన్నారు.

శ్రీ సత్యనారాయణరాజుకు జవాబిస్తూ దేవాదాయ పరదర్శనశాల ఒకటి హైదరాబాద్‌లో ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసికోబడుతున్నాయని కూడా ఆయన అన్నారు.

అలీఅక్బర్ అంతర్ కళాశాలల వక్తృత్వ పోటీ

హైదరాబాద్, నవం 26

అంతర్ కళాశాలల మూడవ అలీ అక్బర్ వక్తృత్వ పోటీలు ఈనెల 27 తేది సాయంకాలము 4-30 గంటలకు అన్వరుల్ ఉలూమ్ కళాశాల ఆవరణయందు జరుపబడును. ఈపోటీలలో హైదరాబాద్ కళాశాలలనుండి తదితరజిల్లాల కళాశాలలనుండి 20జట్టులు పాల్గొంటున్నాయి. ఈపోటీకి విషయము ఆదినము సాయంకాలము 4-00 గంటలకు వెల్లడిచేయబడును.

వేలం ప్రకటన

హైదరాబాద్ మలక్‌పేట అంధాశాలనీ ఎదుట తేజ్‌రామ్‌బాగ్ వెనుక 200 చ గజముల స్థలంలో నూతనముగా నిర్మించబడిన ఇల్లు నం: 16-11-19/2 సు: 28-11-65 ఆదివారం ఉ॥ 9-0 గం॥ వేలం చేయబడును.

న్యూ స్టేట్ గవర్నమెంట్
పబ్లిక్ ప్రాపర్టీ అక్షనీర్స్.
ఛత్తాబజార్,
హైదరాబాద్

చెవిటి వారికి ఉపయోగపడే తలుపు గంట

లండన్, నవం 26

చెవిటివారికి వినపడే తలుపుగంటను బ్రిటిష్ ఎలెక్ట్రానిక్ నిపుణుడొకరు తయారుచేసినారు. ఈగంట తయారు చేయడంలో ట్రాన్సిస్టర్లను ఉపయోగించినారు.

తలుపు గంటకు అమర్చే ప్రత్యేక పరికరాన్ని ఆ గంటకుడు తొయ్యగానే భవనంలోని గదులన్నింటిలోనికి విద్యుచ్ఛక్తి ప్రసారమవుతుంది. చెవిటి వారి టేబులో లేదా అంధుని టేబులో ఉండే పరికరం యీ విద్యుచ్ఛక్తిని గ్రహించి అతని చేతి వేలి మీది ఉంగరంలో కంపనం పుడుతుంది. ఇంటికి ఎవరో వచ్చారని తెలుస్తుంది. ఇంగ్లండ్‌లోని పెద్ద పట్టణాలలో ఈ పరికరాన్ని ఇప్పుడు పరీక్షించుతున్నారు.

బ్రిటిష్ నాయకులతో శ్రీమతి పండిట్ సమావేశము

పచ్చే మార్చిలో ఆస్ట్రేలియా వెళ్ళనున్నటుల వెల్లడి

లండన్, నవం 26

భారత ప్రధాని శ్రీ శాస్త్రి ప్రత్యేక దూతగా పశ్చిమజర్మనీ, నెదర్లాండ్స్‌ను సందర్శించి ఇక్కడికి వచ్చిన శ్రీమతి విజయలక్ష్మి పండిట్ బ్రిటిష్ ప్రధాని విల్సన్ కామన్వెల్తులాఖ కార్యదర్శి అర్థర్ బాట్‌మోలి బ్రిటిష్ మాజీ ప్రధాని హోమ్‌ను కలిశారు.

బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ లోబకింగ్‌హాం ప్యాలస్‌లో పిరు తేనీటి విందులో పాల్గొన్నారు. పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీమతి పండిట్ తాము కేవలం నేత్ర చికిత్సలోనమే ఆగామని, బ్రిటిష్ ప్రధాని ఆహ్వానించినందున వారిని కలిసి మాట్లాడామని చెప్పారు. పశ్చిమ జర్మనీ, నెదర్లాండ్స్ నాయకులతో తాము భారత ప్రభుత్వ అభిప్రాయాలను ఎదుర్కొనే సమస్యల గూర్చి స్వేచ్ఛగా చర్చించామని కామన్వెల్తులోగల సంబంధాలను భారతదేశం మదింపువేసుకొనవలసి ఉన్నదని శ్రీమతి పండిట్ అన్నారు.

తాష్కెంట్‌లో అయూబ్ ఖాన్‌తో ప్రధాని శ్రీ శాస్త్రి జరుపబోయే సమావేశంలో కాశ్మీర్ విషయమై ఏమైనా మినహాయింపులు ఇవ్వగలరా? అన్న ప్రశ్నకు అట్టి అవకాశంలేదని కాశ్మీర్ భారతాంతర్భాగమని అన్నారు. వచ్చే మార్చిలో తాము ఆస్ట్రేలియా సందర్శించగలమని తెలిపారు.

తాష్కెంటు సమావేశం

అయూబ్ హాజరవ అంగీకరించినందుకు శ్రీ శాస్త్రి హర్షం

న్యూఢిల్లీ, నవం 26

తాష్కెంటు సమావేశానికి పెసిడెంటు అయూబ్‌ఖాన్ హాజరవడానికి ఆలోచిస్తున్నందుకు ప్రధాని లాల్ బహద్దుర్ శాస్త్రి తమహర్షాన్ని వ్యక్తం చేశారు.

ఈ విషయమై పాక్ ప్రభుత్వము నుండి ఇంతవరకు అధికార సమాచార మేమీ తమకందలేదని రెండు దేశాలు శాంతిసామరస్యాలతో మనగలుగడమే కావాలని ప్రధాని అన్నారు.

రాష్ట్రాల ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖా మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని తాష్కెంటు సమావేశాన్ని గూర్చి ప్రస్తావించారు.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజు హైద్రాబాదు

ఫోన్: నెం. 62262

హైదరాబాదు, నవంబరు 26

తెల్లజొన్నలు	76-00 82-00
చట్టిజొన్నలు	63-00 65-00
పచ్చజొన్నలు	60-00 62-00
వరుపు	105-00 138-00
కందులు	90-00 92-00
ఎర్రకందులు చిన్నవి	87-00 88-00
పెసర్లు	90-00 94-00
మినుములు	78-00 82-00
శనగలు	155-00 165-00
ఉలవలు	68-00 70-00
వెల్లం	38-00 50-00
నల్లలు	60-00 72-00
తైదలు	68-00 70-00
మక్కజొన్నలు	55-00 56-00
మిర్చి	280-00 370-00
చింతపండు	150 00 240-00
ఉల్లిగడ్డ	26-00 34-00
గోధుమలు	115-00 135-00
ఎర్రగోధుమలు	105-00 110-00
మక్కగోధుమలు	115-00 120-00
కుసువలు	105-00 107-00
నువ్వులు	170-00 205-00
ఇలాతిపల్కుచి॥	120-00125-00
ఇలాతిపప॥ పెద్దది	160-00 173-00
ఆముదాలు	100-00 105-00
పత్తిగింజలు	70-00 75-00
పెద్ద కంది పప్పు	125-00 131-00
చిన్నకందిపప్పు	114-00 120-00
మినుప పప్పు	97-00 104-00
పెసరపప్పు	122-00
శిరిశనగపప్పు	120-00 125-00
ధనియాలు	205-00 250-00
ఇలాతిశాయ	105-00 110-00
వల్లిమూలె	31-50 32-00



హైదరాబాద్-ఎ

ఆదివారం నవంబర్ 28

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 లలితసంగీతం, 7-30 అమరవాణి, 7-45 అంబాచాస్ అస్టేట్: ఖయాల్, 8-00 ఆం-వా, 8-15 సంకీర్తనం, 8-30 మరాటీ శ్రోతలకు 9-00 బద్రోంకేలియే. 9-30 కన్నడ శ్రోతలకు, 10-00 అర్విందదిఘేః నికార్, 11-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-30 ఆం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 పాత్రికేయ సంగీత: 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం, 3-00 నాటిక (విజయవాడ నుండి రిలే) 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడనుండి, 6-00 ఆంవా: 6-05 ప్రాంతీయవార్తలు (ఉర్దూ) 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాళం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-30 సమస్యాపూరణం (విజయవాడ నుండి రిలే), 7-45 రాష్ట్రవిశాల వేదిక, 8-00 ఆంగ్లంలో, 8-15 ఈనాటపు పాట, 8-30 నగరవాణి, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 పరిచయపత్రం, 8-55ట్రాఫిక్ ఫర్ టుడే 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 సంగం (ఉర్దూ), 9-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 9-45 నాటిక, (ఉర్దూ), 10-15 అంబాదాస్: అస్టే: ఖయాల్, 10-30 ఆం-వా, 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె, 8-30 విజయలక్ష్మి రమణన్, ఎమ్ శేషరావు: వయొలిన్, పి. సుబ్బారావు: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 వాద్య సంగీతం, 2-20 హైదరాబాదు ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 8-30 చిత్రసీమ, 8-45 హైదరాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లంలో, 9-30 ఎం. బాలమురళీకృష్ణ 10-30 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రాంతీయ, 7-30 అమరవాణి, (హైదరాబాదు నుండి రిలే) 7-45 సుబ్బలక్ష్మి సంగీత్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 తొమ్మరిల్లు, 9-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 టి. కె. రంగాచారి: 1-00 రంగవల్లి, (హైదరాబాదునుండి రిలే) 1-30 ఆం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

3-00 తుఫాను నాటిక, షేక్‌స్పియర్ 'ది టెంపెస్టు' రేడియో అనుసరణ, పి. శివరామరావు, సమర్పణ: బాబా కనకలింగేశ్వర రావు, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 ధన్యభూమి, జన్మభూమి, సంగీత రూపకం, రచన: బాలాల సోమయాజులు, 6-00 ఆం-వా, 6-05 ధన్యభూమి, జన్మభూమి (తరువాయి) 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాళము, (హైదరాబాద్ నుండి రిలే), 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి రిలే, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె, 7-30 సరస వినోదిని, సమస్యాపూరణం, 7-45 రాష్ట్ర విశాల వేదిక (హైదరాబాదు నుండి రిలే) 8-00 ఆంగ్లంలో, 8-15 వాద్యబృందము, 8-30 (ఢిల్లీనుండి రిలే) 6-45 గానసుధ, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామ సంగీతం, 9-30 దత్తాడపాండురంగరావు, అన్నవరపు రామస్వామి: వయొలిన్, యెల్లా సోమన్న: మృదంగం, 10-30 ఆం-వా, 10-35ప్రసార సమాప్తి.

నెహ్రూ స్మారక హాకీ:

తూర్పురైల్వేపై హైదరాబాదు విజయం

న్యూఢిల్లీ, నవం 26

ఇక్కడ జరిగిన నెహ్రూ స్మారక హాకీ టోర్నమెంటు మ్యాచ్‌లో హైదరాబాదుజట్టు కలకత్తాకు చెందిన తూర్పు రైల్వేజట్టును 8-1స్కోరుతో ఓడించింది. ఆట విరామ సమయానికి హైదరాబాదుజట్టు ఒకగోల్ చేసి అంతే ఆధిక్యంలోవుంది. విజేతల జట్టులోని మదన్‌లాల్ రెండు గోల్స్ చేశాడు.

ఢిల్లీపాఠశాలలు, జమ్మూ-కాశ్మీర్ ఎలెవన్ జట్లకు మధ్య లోగడ జరిగిన మ్యాచ్ ఎటువంటిమూ గోల్ లేకుండా డ్రా అయింది.

హైదరాబాదుజట్టులో సోనిపాల్, రహీమ్, పూవయ్య, సత్యనారాయణ, విన్సెంట్, ఫ్రాన్సిస్, ఆంటోనీ, జనీత్, ఎడ్వర్డు, నయూద్, మోహన్‌లాల్, రహమతుల్లా ఖురేషీలు పాల్గొన్నారు.

అంతర్కళాశాలల క్రికెటు:

సైఫాబాదుపై అన్వరుల్ ఉలూమ్ గెలుపు

హైదరాబాదు, నవం 26

ఇక్కడజరిగిన అంతర్కళాశాలల క్రికెట్ టోర్నమెంటులో అన్వరుల్ ఉలూమ్ కళాశాలజట్టు సైఫాబాదు కళాశాలజట్టును 188పరుగులతేడాతో ఓడించింది.

స్కోరు వివరాలు:- అన్వరుల్ ఉలూమ్278; సైఫాబాదు90; విజేతల జట్టులోని ప్రభాకర్ 87 పరుగులు చేయడం ఈ మ్యాచ్ ముఖ్యాంశం.

రీగల్ కప్ క్రికెట్

లిటిల్ ఫ్లవర్‌కు విజయం

హైదరాబాదు, నవం 26

ఇక్కడజరిగిన రీగల్‌కప్ క్రికెట్ టోర్నమెంటు మ్యాచ్‌లో లిటిల్ ఫ్లవర్ హైస్కూలుజట్టు వి. జి. ఓ. ఆర్. సి. జట్టుపై విజయం పొందింది.

స్కోరు వివరాలు:- లిటిల్ ఫ్లవర్ జట్టు: 206 పరుగులు. వి. జి. ఓ.ఆర్. సి. జట్టు 185 పరుగులు.

విశ్వవిద్యాలయ మహిళల బాస్కెటు బాల్:

కురుక్షేత్రపై ఉస్మానియా ఓటమి

బెంగుళూరు, నవం 26

ఇక్కడజరిగిన అంతర్విశ్వవిద్యాలయ మహిళల బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లోకురుక్షేత్ర జట్టు ఉస్మానియా జట్టును 50-27 స్కోరుతో ఓడించి క్వార్టర్ ఫయినల్‌కు చేరుకున్నది.

మిగతా రెండు మ్యాచ్‌లలో బొంబాయి ఇందోర్‌ను ఓడించగా పంజాబు అజ్మీరుపై ఓడించింది.

"బి" డివిజను కబడ్డీ ఛాంపియన్‌షిప్స్

హైదరాబాదు, నవం 26

'బి' డివిజను రాష్ట్ర కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు ఇక్కడ కేశవ్ మెమోరియల్ హైస్కూలులో నవంబరు 29వ తేదిన ప్రారంభం కానున్నట్లు కబడ్డీసంఘం కార్యదర్శి శ్రీ శంకర్ గౌడ్ ప్రకటించారు.

ఉస్మానియా కబడ్డీ జట్టు

హైదరాబాదు, నవం 26

కౌలాలంపూర్‌లో జరుగనున్న అంతర్విశ్వవిద్యాలయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టుకు వివేకవర్ధనీ కళాశాలకు చెందిన హనీ బుద్ధీన్ నాయకత్వం వహిస్తాడు. ఉస్మానియాజట్టులో ఇంకా ఈ క్రింద పేర్కొన్న ఆటగాళ్ళు పాల్గొంటారు:- శివప్రభాత్, పి. శివలాల్, సుబ్రహ్మణ్యం, ఆర్. వి. వడ్లాల్కర్ (వివేకవర్ధని), పి. మల్లిక్ సింగ్ (ఉస్మానియా), బి. వీరభద్రప్రసాద్, జి. గోపిరెడ్డి (సికింద్రాబాదు కళాశాల) జి. రాజ్‌రెడ్డి, జి. చంద్రమోహన్ (నిజాంకళాశాల) రిజర్వులు: డి. విశ్వనాథ్ (అన్వరుల్ ఉలూమ్), డి. వెంకటరాజు (న్యూసైన్స్ కళాశాల), డి. మాణిక్యం (వరంగల్).

సికింద్రాబాదు కళాశాల ఫిజికల్ డైరెక్టరు శ్రీ డి. కృష్ణారావు మేనేజరుగా వ్యవహరిస్తారు.

రప్పా పుటుబాల్ జట్టుకు విజయము

కటక్, నవం 26

మనదేశంలో పర్యటిస్తున్న రప్పా పుట్‌బాల్ జట్టుకూ-ఒరిస్సా గవర్నరు జట్టుకూ మధ్య ఇక్కడ బారాబతి స్టేడియంలో జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో రప్పా జట్టుకు 2-0 స్కోరుతో విజయం లభించింది. ఈ రెండుగోల్స్ ఆట ఉత్తరార్ధములో వచ్చాయి.

---

20 వ వారం

రీగల్-హైద్రాబాదు

ప్రతిరోజు 2-00, 5-30, 9-00

ప్రపంచ సమాధాన సైన్యస్థాపకుడు బాస్కెటుబాల్ ఛాంపియన్‌షిప్

బాల్ ఛాంపియన్ షిప్

కౌలాలంపూర్, నవం 26

ఈనెల 26వ తేదిన ఇచ్చట ప్రారంభమగుతానున్న మూడు ఆసియా బాస్కెటుబాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఇండియాతో సహా పదిదేశాలు పాల్గొంటున్నాయి. 18 రోజులపాటు జరుగనున్న ఈ పోటీలను మలయేషియారాజు ప్రారంభిస్తారు. పోటీల్లో పాల్గొంటున్న దేశాలు ఇవి:- జపాన్, ఫార్మోజా, హాంగ్‌కాంగ్, ఇండియా, ఫిలిప్పైన్స్, సింగపూర్, థాయిలాండ్, దక్షిణ వియత్నాం, దక్షిణ కొరియా, మలయాషియా.

ఆసియా కప్ ప్రథమ బాస్కెటుబాల్ టోర్నమెంటు 1961వ సంవత్సరములో మనీలాలో జరుగగా రెండవ టోర్నమెంటు 1963వ సంవత్సరములో సైగాన్‌లో జరిగింది.

---

20 వ వారం

రీగల్-హైద్రాబాదు

ప్రతిరోజు 2-00, 5-30, 9-00

నేటి రాత్రి నేటి రాత్రి

అన్నపూర్ణా పిక్చర్స్:

వెలుగు నీడలు

తా॥ వాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు, జగ్గయ్య, రేలంగి, గిరిజ,

నిర్మాత: డి. మధుసూదనరావు (బి. ఎ.)
దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు
సంగీతం: పెండ్యాల

కమల్- హైద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ప్రేక్షకులచే థియేటర్లు నిండిపోవుచున్నవి...

జెమినీ వారి మహత్తర తెలుగు చిత్రం

ఆడబ్రతుకు

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య
సంగీతం: విశ్వనాథన్ రామమూర్తి
పాటలు: సి. నారాయణరెడ్డి, ఆచార్య ఆత్రేయ
మాటలు: ఆచార్య ఆత్రేయ

దీపక్ హైద్రాబాద్ నటరాజ్ సికింద్రాబాద్ రాజరాజేశ్వరి వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30



రాహత్ మహల్

ముషీరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

వేలము ప్రకటన

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, కామారెడ్డి

సమస్త జనులకు తెలియజేయుట ఏమనగా కామారెడ్డి డివిజనల్ ఫారెస్టు యొక్క లోపులు ఇతర ఫలసాహాయములు వాకిటి వేలములు తేది. 9-11-65 వాడు ఉదయం 11 గంటలకు డివిజన్ ఫారెస్టు ఆఫీసర్ కామారెడ్డిగారిచే దర్బారాల కామారెడ్డి యొక్క పైహాలులో వేలము జరుపబడును. సేల్ నోటీసు పూరుతుల వివరము ఇవ్వబడును.

(కె. పి. మునిసామి)

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, కామారెడ్డి.

8 వ సంయుక్త వారం

సాగర్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30

అంజలి నికిందరాబాద్ ఆటలు: 2-15, 6-00, 9-30

అంజలిలో ఆఖరి వారం

—వాణి రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి

మన పౌరాణిక చారిత్ర సాహసకృత్యాలు, త్యాగరాలు, ఉదేశాల చూచి ప్రేక్షకులు అత్యద్భుతంగా పొగడుచున్నారు.

ఫిల్మాలయా సమర్పించు, రోనో ఫిల్మ్స్:

తూహి మేరి జిందగి

తా: కీ-మూతన నటులు: దేవ్ ముఖర్జి, నిరేతిత, సలోమి, దర్శన్, లలాసిన్హా, అమర్, జాగిర్దార్,

నిర్మాత: ఎస్. ముఖర్జి — రచన, సంగీతం: దర్శకత్వం: రోనోముఖర్జి

అశోక్ హైదరాబాద్ — ప్యారడైజ్ నికింబాబాద్

నేడు, రేపు 4 ఆటలు: ఉ: 11-30, 2-45, 6-00, 9-30

—మ్యూజికల్ ఫిలిమ్స్ రిలీజ్

నేడే చూడండి

సాధనాసమన్వయ దేవకీనందన్ ప్రసాదించిన

వసంత్

అనంత్ అనంత్

ఆటలు: 2-00, 6-00, 9-45.

ముపిస్ (ప్రైవేట్ లిమిటెడ్) రిలీజ్.

6 వ సంయుక్త వారం

శ్రీ పిక్చర్స్

సహేలి

తా: వదిస్ కుమార్, కల్పన, విజయచౌదరి, రాజేంద్రనాథ్, సులోచనాఛటర్జీ, బాబ్లు.

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

రాయల్ సత్యటాకీస్ హైదరాబాద్ అల్వాల్

ఆటలు: 8-30, 6-30, 9-30

మరియు హబీబ్-వాండేడ్

—జగత్ పిక్చర్స్ రిలీజ్.

ప్రతిఆట ప్రతిథియేటర్ కిక్కిరిసి పోవుచున్నది.

అత్యద్భుత సన్నివేశాలతో శ్రవణపేయమైన పాటలుగల చిత్రం.

హిరన్ ఖరాస్:

జబ్ జబ్ ఫూల్ ఖిలే

(ఈస్టుమన్ కలర్)

దర్శకత్వం: సూరజ్ ప్రకాష్ — నిర్మాణం: చేతన్ — సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

తా: నంద, శశికపూర్, అగ, బి. వి. థల్లా, పమ్మి, జెలిఫరీద.

దిలాద్ హైదరాబాద్ — అలంకార్ నికింబాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30

మరియు ప్రకాష్-గుల్బర్గా

-దిల్దాద్ రిలీజ్

NANDA
SHASHI KAPOOR
AGHA
HIREN KHERA'S
Jab Jab Phool Khile

DIRECTED BY SURAJ PRAKASH
MUSIC KALYANJI • ANANDJI
PRODUCED BY CHETAN

Edited printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd Hyderabad A. P.

వివిధవార్తలు

బాబా సాహెబ్ దర్గాకు సౌకర్యాలు

అర్యా!

ప్రసిద్ధ పుణ్య యాత్రాస్థలాలలో శ్రీ బాబాసాహెబ్ దర్గాఒకటి. ఇది నిజాంపాబాద్ వయా మహబూబ్ నగర్ మార్గమధ్యలో దాదాపు 40 మైళ్ళ దూరములో యుండును. ఇచ్చటికి తమ మొక్కు బడులను తీర్చుకొనుటకు అన్నిమతాలవారు ప్రతి గురువారాలలో వేలకొలదిజనం వస్తుంది.

కాని ఇక్కడికి వచ్చే యాత్రికులకు బాబాసాహెబ్ దర్గాకు దగ్గరలో నుండు 6 మైళ్ళవరకు అక్షయ దుర్భిణేల. పైగా యెత్తు పల్లముగా యుండుటచే పరిసర ప్రాంతప్రజలకే గాదు, యాత్రికుల వాహనాలకు ప్రమాదాలుసంభవించుచున్నవి. కొద్దిరోజులలో వర్షాకాలము సమీపించు చున్నది. ఈ రోడ్డుమార్గాలు అలా గేయున్నచో పెద్ద పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశాలున్నవి. ఇక్కడికి వచ్చే మొక్కుబడి వారు తమ ఇష్టాను సారముగా డబ్బు పెట్టెలో వేస్తుంటారు. రాబడి ఎక్కువవున్నప్పటికీ యాత్రికులకు పరిపోవు సదుపాయాలు సమకూర్చలేదు. స్నానపు గదులు స్త్రీలకయితే లేవు. విశ్రాంతి గదులు లేక మొక్కుడో పెట్ల క్రింద కూర్చుండాలి. మంచినీటి కుళాయిలు ఏమాత్రం లేవు. స్నానం చేసిన చెరువునీటినే త్రాగవలసి వస్తుంది. మరుగుదొడ్లు ఒకవరుసన లేవు. ఇంతా సాహెబ్‌గారి దర్శనాని కెళ్ళాలంటే అక్కడ ఒక "క్యూ"పద్ధతిలేదు. ఒకరి మీద ఒకరుపడుతుంటారు. మిచ్చగాండ్ల బెడద యెక్కువ. దారినపెళ్ళే వాహనాలను ఆపి డబ్బులు ఇవ్వమంటూ ఒక్కోసారల్లరి. వీరి గొడవ మరీ యెక్కువ. దారిలో దర్గాలోపలనున్న మిచ్చగాళ్ల బెడదను నిర్మూలించి పైన పేర్కొన్నసదుపాయాలు అమలుపరచ గలరని బాధ్యతగల దర్గాఅధికారులను మరియు ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

ఇట్లు
టి- బాబురావు
బి. రాజేశ్వరు
హైదరాబాద్ 1
28-11-1965

సినిమా హాళ్లలో జాతీయ గీతంపట్ల చూపుతున్న అశ్రద్ధ

అర్యా!

సినిమాలో మగిసిన తరువాత జాతీయగీతం రికార్డు వేసినప్పుడు ప్రేక్షకులందరూ నిశ్శబ్దముగా లేచి నిలబడాలని, ప్రభుత్వం ఆదేశించి చాలా రోజులయింది దానిని ఎంత వరకు అమలు పరుస్తున్నారన్న విషయాన్ని ఏమాత్రం పట్టించుకోవటం లేదు.

ఇరవయి రెండు రీళ్ళచిత్రాన్నైనా కదలకుండా చూస్తారుగాని, జాతీయ గీతం అయిపోయేతవరకు ఆగకుండా వెళ్ళిపోతున్నారు ప్రేక్షకులు. ఈపరిస్థితి థియేటర్లలోనే గాక, ఇంటనగరాలలో కూడా ఉండడము శోచనీయమయిన విషయం.

మూడవతరగతి ప్రేక్షకులేగాక పై తరగతులలోని వారుకూడా దీనిపట్ల శ్రద్ధచూపించటము లేదు. చిన్న తరగతి ప్రేక్షకులనయితే సినిమా నిండింది యెవరయినా గేటు దగ్గర ఉండి, ప్రభుత్వ ఉత్తర్వును గుర్తుచేస్తే బాగుంటుంది. కాని అన్నితెలిసిన పై తరగతుల ప్రేక్షకుల మాటేమిటి?

పత్రికలయిన కథలలో చేతన భావం పెంపొందించడానికి ప్రవేశపెట్టిన జాతీయగీతంపట్ల, శ్రద్ధచూపించక పోతే, దాన్ని అగౌరవ పరచిన భారమగుదుము.

కనుక థియేటర్ల యజమానులు శ్రద్ధతీసుకొని, జాతీయగీతంపట్ల చూపుతున్న అశ్రద్ధను రూపుమాపుతారనీ, ప్రేక్షకులు కూడా తమ బాధ్యతను గుర్తించి ప్రవర్తిస్తారనీ; ప్రభుత్వము కూడా ఈ విషయములో శ్రద్ధవహిస్తుందనీ ఆశిస్తున్నాను.

ఇట్లు
వేలేటి రామచంద్రరావు
మల్లాయపల్లి

సైదాబాద్ ప్రాంతంలో సిమెంట్ రోడ్డు

అర్యా!

రాజధానినగరములో అభివృద్ధి చెందుతున్న సైదాబాద్‌లో సిమెంట్ రోడ్డు లేనందువలన ప్రజలు పెక్కు ఇబ్బందులకు గురికావలసి వస్తున్నది.

సైదాబాద్ జగత్ టాకీస్ నుంచి కింది బస్తీ జీవన్‌జ్యోతి వంపం వరకు ఉదయము నుంచి సాయంత్రమువరకు జనరద్దీ ఎక్కువగా నుంటున్నది. వర్షాకాలంవచ్చినచో రోడ్ అంతాబురుదతో కూడి వుంటుంది. సైదాబాద్ కాలనీ వారుకూడా ఇదే దారిలో నడవడము వలన జనరద్దీ మరీ ఎక్కువైంది.

విద్యార్థులు, వుద్యోగులుబురుదలో పోవడము వలన చాలా కష్టముగా వుంటున్నది.

సైదాబాద్ చిన్న మార్కెట్ ఇరాని హోటల్ నుండికూడ సిమెంట్ రోడ్ అవసరం. పరికికాని స్థలములలో చిన్నచిన్న సందుల్లో రోడ్లు వేస్తారు గాని అసలు అవసరమైన స్థలములలో రోడ్లు వెయ్యరు. దీనికి కారణము ఏమిటో ఎవ్వరికి తెలియదు.

కావున కార్పొరేషన్‌వారు సైదాబాద్ పై శ్రద్ధతీసుకొని సెంటనే సిమెంట్ రోడ్డు వెయ్యవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు:
అందేపాక నరహరి
16-1-122, సైదాబాద్,
హైదరాబాద్ - 36.

దేవరకొండ నీటిసరఫరాపథకము

అర్యా!

ప్రభుత్వంవారు (9) లక్షలఖర్చు అయే నీటి సరఫరా పథకమును దేవరకొండకు మంజూరు చేశారు. 1966 మార్చి వరకు పని పూర్తిచేయవలసి వున్నా ఇప్పటివరకు పని ప్రారంభము కాలేదు. కావున ప్రభుత్వమువారు త్వరలో పని ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కోరుకున్నాను.

ఇట్లు
శిలువేరు సాంబయ్య
దేవరకొండ.

ఉస్మానియా బి. ఎస్సి. పరీక్షా ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

బి.ఇ.1/8 (మెకానికల్)
ప్యాసయిన్నవారు:- 5
కంప్లీటు చేసుకునవారు: 8 9 10 12 14 15 16 17 18 19 20.

బి.ఇ. 1/8 (ఎలక్ట్రికల్)
ప్యాసయినవారు: 35
కంప్లీటు చేసుకున్నవారు-37 38 39 40 41 42 43 44 46 47 48.

బి.ఇ.1/8(సెలికమ్యూనికేషన్)
కంప్లీటు చేసుకున్నవారు: 53 54 55 56 57.

బి.ఇ.2/8 (సివిల్)
కంప్లీటు చేసుకున్నవారు: 61 62 63 65.

బి.ఇ.2/8 (మెకానికల్)
ప్యాసయినవారు: 68.
కంప్లీటు చేసుకున్నవారు: 69 70 71 72 73.

బి.ఇ. 2/8 (ఎలక్ట్రికల్)
ప్యాసయినవారు 75
కంప్లీటుచేసుకొన్నవారు 76: 77 78 మరియు 82.

బి.ఇ. 2/8 (సెలికమ్యూనికేషన్)
కంప్లీటుచేసుకొన్నవారు: 86 87 88 89 మరియు 90

బి ఇ. పార్టు 1
కంప్లీటు చేసుకొన్నవారు: 5 7 8 9 10 12 13 15 16 19 20 మరియు 21.

బి ఇ. పార్టు 2 (సివిల్)
కంప్లీటుచేసుకొన్నవారు: 24 25 26 27 28 మరియు 29.

బి.ఇ. పార్టు 2 (ఎలక్ట్రికల్)
ప్యాసయినవారు: 31.
కంప్లీటుచేసుకొన్నవారు: 32.

బి.ఇ. పార్టు 2 (మెకానికల్)
కంప్లీటుచేసుకొన్నవారు: 36.

బి.ఎస్సి. (అగ్రి)
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం గత సెప్టెంబరు అక్టోబరులో జరిపిన బి.ఎస్సి. అగ్రిపరీక్షలలో గెలుపొందినవారి నెంబర్లు ఇవి:

బి ఎస్సి (అగ్రి) మొదటి పరీక్ష
ప్యాసయినవారు: 1.
కంప్లీటు చేసుకున్నవారు: 7 8 9 11 12 13 14 16 17 19 20 22 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 మరియు 43.
కొన్ని సబ్జెక్టుల్లో ప్యాసయినవారు: 4 5 6 10 15 18 21.

బి. ఎస్సి. (అగ్రి) రెండవ పరీక్ష
ప్యాసయినవారు: 45.
కంప్లీటు చేసుకున్నవారు: 48 49 51 52 53 54 55 56 57 59 60 61 62 64 65 66 67 68 69 71 72 73 74 76 77 78 79 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 100 101 మరియు 102.
కొన్ని సబ్జెక్టుల్లో ప్యాసయినవారు: 44 46 47 50 58 63 70 75 80.

బి. ఎస్సి (అగ్రి) మూడవపరీక్ష
రెండవ తరగతి: 103 104 107 108 109 111 112 114 115 117 118 119 120 121 122 124 125 126 127 128 129 130 131 132 133 134 135 136 137 138 139 140 141 142 143 144 145 146 147 148 149 150 151 152 153 154 155 156 157 158 159 మరియు 160.
కొన్ని సబ్జెక్టుల్లో ప్యాసయినవారు: 106 110 113 116.

దుబ్బాకకు ఆర్.టి.సి. బస్సుల సౌకర్యం

అర్యా!

సుమారు మూడు సంవత్సరాల నుండి దుబ్బాకకు బస్సులు నడుస్తున్నాయి. కాని విపరీతమైన "రద్దీ" ఉండడంవల్ల, ఒక్క బస్సులోకూడా సీటు లభించటం లేదు. కనుక అదనముగా మరో రెండు బస్సులను వదిలితే ప్రయాణీకులకు చాలా సౌకర్యముగా వుండగలదు

దుబ్బాక నుండి సిద్దిపేటకు వెళ్ళాలంటే హైదరాబాదు డిపోబస్సు (12 గంటలకు) తప్పితే, తిరిగి 21-30 గంటలకు గాని బస్సు లేదు. ఇటు మెదక్ వెళ్ళాలంటే, ఉదయం సంగారెడ్డిఎక్స్‌ప్రెస్ (5-30 గంటలకు)తప్పితే, తిరిగి 16-30 గంటలకు గాని బస్సు లేదు.

కనుక సిద్దిపేటలో 10-00 గంటలకు బయల్దేరి మెదక్ వెళ్ళే బస్సును మరియు మెదకులో 18-45 గంటలకు బయలుదేరి సిద్దిపేటకు వెళ్ళే బస్సును ఈరెంటిని దుబ్బాక ద్వారా మళ్ళిస్తే చాలా సౌకర్యంగా ఉండగలదని మెదక్ డిపో అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు:
వేలేటి రామచంద్రరావు
మల్లాయపల్లి

ఆంధ్రప్రదేశ్ పసుపు పంట

విదేశాలకు ఎగుమతి అవకాశాల పరిశీలన

హైదరాబాద్, నవంబరు 26

ఆంధ్రప్రదేశ్ నుండి విదేశాలకు పసుపు ఎగుమతిచేసే అవకాశాలను సుగంధ ద్రవ్యాల ఎగుమతి కౌన్సిల్ పరిశీలిస్తున్నదని సాలీనా మన రాష్ట్రములో 88800 టన్నుల పసుపు పండగా యిందులో 10 వేల టన్నులు మిగులు వుంటున్నదని నేడు శాసనసభలో వ్యవసాయ మంత్రి పజాన న్యాయశాఖ మంత్రి తెలిపారు. ....

శ్రీ కె. వి. రంగారెడ్డికి కంటి ఆపరేషన్

హైదరాబాద్, నవం 26

మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డికి నేడు సరోజినీదేవి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ జరిగింది.

బ్రిటన్ మంజూరు చేయకుండా తొక్కిపెట్టిన మిలిటరీ సప్లయిలు

లోకసభలో మంత్రి శ్రీ రఘురామయ్య వెల్లడి

న్యూఢిల్లీ, నవం 26

భారతదేశ రక్షణ ఉత్పత్తులకు అవసరమైన పరికరాలు, విడి భాగాలు తెప్పించుకోడానికి బ్రిటన్‌తో 70లక్షల పౌండ్ల విలువమేరకు కంట్రాక్టులు కుదుర్చుకోగా ఇండియా-పాకిస్తాన్ల మధ్య యుద్ధంసాకుతో ఈ సప్లయిలను బ్రిటన్ ప్రభుత్వం మంజూరు చేయక తొక్కిపట్టింది. ఇప్పటికి మంజూరైన సప్లయిలువిలువ రెండులక్షల పౌండ్లు మాత్రమే నని నేడు లోకసభలో రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య చెప్పారు.

బ్రిటన్ ప్రభుత్వం మంజూరుచేయకుండా తొక్కిపట్టి ఉంచిన సప్లయి కంట్రాక్టులలో అవడి టాంకులకర్మాగారం, ఆవో విమాన నిర్మాణాలకు సంబంధించినవికూడా ఉన్నాయని ఆయన చెప్పారు.

బ్రిటన్ ప్రభుత్వం ఈ సప్లయి కంట్రాక్టుల్నిమంజూరుచేయకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లను భారత ప్రభుత్వం ఆలోచించవలసి వస్తుందని కూడా శ్రీ రఘురామయ్య అన్నారు.

నగరంలో నేడు

రంజని(ఎ.జి.ఆఫీసు తెలుగుసాహితీ సమితి) ఆధ్వర్యాన శనివారము 27వ తేదీ సాయంకాలము 5-45లకు జిత్రి యేషన్‌క్లబ్బులో శ్రీ జానుపాకవి (శాసనమండలిసభ్యులు)సాహిత్యోపన్యాసం, కావ్యగానం ఏర్పాట్లైనది.

నేటి రాత్రి నేటి రాత్రి

అడుగడుగునా ఆనందాను భూతుల అందించే

అసమాన సాహసోపేత గాథాచిత్రం

తా: కాంతారావు, వాగభూషణం, బాలకృష్ణ, రాజ్‌బాబు, ధుల్లిపాల, ఎ. వి. సుబ్బారావు, తోగారావు, రాజశ్రీ, ఉదయలక్ష్మి, వాణిశ్రీ.

ప్రభాత్ హైదరాబాద్ — మనోహర్ నికింబాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 11-30, 2-30, 6-00, 9-30

మరియు మార్కండేయ వరంగల్ — శ్రీకృష్ణ మహల్ నాగార్జునసాగర్

-ఈస్టిండియా రిలీజ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిట్ టెండర్ నోటీస్

దిగువ సుదాహరించిన పనులకు వాటికి ఎదురుగా పేర్కొన్న తేదీలలో సా॥ 4-00 గం. వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, రూరల్ వాటర్ సప్లయి (రీజనల్ కమిటీ వర్క్సు) సర్కిల్, హౌస్ నెం. 3-6-578, హిమాయత్‌నగర్, హైదరాబాద్-29 (ఆం-ప్ర)కు, పబ్లిక్ హెల్తు ఇంజనీరింగ్ శాఖ మరియు ప్రముఖ కంటెనీలనుండి విడిపీడ్లు టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు అదేరోజు (భారతీయ కాలమానం ప్రకారం) సా॥ 4-30కు తెరవబడును. అనుమతి పొందిన టెండర్ల ప్రతినిధులు హాజరు కావచ్చును.

వరుస సంఖ్య	పని పేరు	ధరావతు అగ్రిమెంట్ బాండు రూపం	కంప్లీటు డిపాజిట్ పైకం	అగ్రిమెంటు బాండు సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటీ మొత్తం	పూర్తిచేయవలసిన గడువు	వేల్ స్టాక్స్‌తో సహా టెండర్ డాక్యుమెంట్ సెట్ ఖరీదు	ఖరీదుతో టెండర్ డాక్యుమెంట్లకు దరఖాస్తు పంపవలసిన ఆఖరు తేది	టెండర్ డాక్యుమెంట్ల అమ్మకపు తేది	టెండర్ తీసుకొనే ఆఖరు తేది
1	2	3	4	5	6	7	8	9	10
1.	బాహింపట్నం వాటర్ సప్లయి పథకం (హైదరాబాద్ జిల్లా) 50000 గ్యాలన్లు పట్టే ఆర్. సి. ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్ నిర్మాణం.	లంసమ్	అగ్రిమెంటుబాండు సమయంలో 2½% రు. 1875-00 నుండి 25%		9 నెలలు	28-46	10-12 65	25-11-65	15-12-65
2.	అందోల్, జోగిపేట వాటర్ సప్లయి పథకం (మెదక్ జిల్లా) సివిల్ పనులతోసహా 28½గంటలలో 4.00 లక్షల గ్యాలన్లు పట్టే టుతో ఫిల్టర్ ప్లాంటుకు పూర్తి మెకానికల్ పరికరముల సరఫరా, డెలివరీ, ఏర్పాటు పూర్తి.	,,	5750/-	,,	10 నెలలు	22-64	15-12-65	1-12-65	31-12-65
3.	అందోల్, జోగిపేట, వాటర్ సప్లయి పథకం (మెదక్ జిల్లా) పూర్తి 1,70,000 గ్యాలన్లు పట్టే గ్రౌండ్‌లెవెల్ మరియు సర్వీసు రిజర్వాయర్ నిర్మాణం.	,,	2125/-	,,	6 నెలలు	25-50	10-12-65	25-11-65	15-12-65

నోట్:- టెండర్ డాక్యుమెంట్లు ఖరీదు ప్రభుత్వ ట్రెజరీ లేక బ్యాంకులో "యు" రెమిటెన్సులు-III ఇతర రెమిటెన్సులు పి. డబ్ల్యు. డి. అఫీసర్లచే సర్టిఫికాటు చేయబడునట్టి అకౌంటు పద్దు,కింద పి. డబ్ల్యు. డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రూరల్ వాటర్ సప్లయి (రీజనల్ కమిటీవర్క్సు) డివిజన్ హైదరాబాద్ పేర చెల్లించి, తలాన్‌ను దరఖాస్తుతో జతపరచి సూపరింటెండింగ్ ఇంజనీర్ రూరల్ వాటర్ సప్లయి (రీజనల్ కమిటీ వర్క్సు) సర్కిల్, హిమాయత్‌నగర్ హైదరాబాద్-29 (ఆం-ప్ర)కు పంపవలెను. కుడియార్డర్లు మరియు బ్యాంకు డ్రాఫ్టులు అంగీకరించబడవు.

ప్లాన్లు, స్పెసిఫికేషన్లతో టెండర్ డాక్యుమెంట్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్, రూరల్ వాటర్ సప్లయి పథకం, రీజనల్ కమిటీ వర్క్సు, హౌస్ నెం. 3-6-578 హిమాయత్‌నగర్, హైదరాబాద్-29 (ఆం-ప్ర) నుంచి ఖరీదు చెల్లించి పైన పేర్కొన్న తేదీలలో పొందవచ్చును.

కృష్ణారావు నరం
సూపరింటెండింగ్ ఇంజనీర్, (రీజనల్ కమిటీ వర్క్సు) రూరల్ వాటర్ సప్లయి,
హైదరాబాద్ (ఆం-ప్ర)